## వినాయకుడికి పూజలు చేసిన మంత్రి ఎర్రబెల్లి



5లో..

వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
సోమవారం 25, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

### వడ్డీ భారం..
# రైతులు ఆగం!



2 లో..

**రుణమాఫీపై ఆశతో అప్పు రెన్యువల్ చేసుకోని రైతులు**

**వడ్డీతో కలిపి మోపెడైన రుణ బకాయిలు**

**అగమ్యగోచరంగా రైతుల పరిస్థితి**

**రుణమాఫీ కోసం లక్ష 30వేల మంది రైతుల ఎదురు చూపులు**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.లక్ష వరకు పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించడంతో రుణం తీసుకున్న చాలా మంది రైతులు లోన్ రెన్యువల్ చేసుకోలేదు. కాగా కెసిఆర్ హామీ పూర్తిస్థాయిలో అమలయ్యేందుకు ఐదేళ్లు పడుతుంది. ఇప్పటికే రైతులు తీసుకున్న అప్పునకు వడ్డీ కలిసి తడిసి మోపెడైంది. లక్ష అప్పు ఉన్న రైతులకు మాఫీ డబ్బు జమ అయ్యేందుకు మరింత సమయం పట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వీరిలో ఎక్కువ మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులకు వడ్డీ పెరిగి నడ్డి విరుగుతోంది. ఏళ్లుగా వారికి రుణమాఫీ మాత్రం కావడం లేదు. సిఎం కెసిఆర్ 2018 ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ హామీ అమలు చేసేందుకు ఐదేళ్లు అవుతోంది.

### రోడ్డు విస్తరణ పనులపై
# కొరవడిన స్పష్టత



16లో..

చెన్నారావుపేట-ప్రభాతవార్త
రోడ్డు విస్తరణ మండల కేంద్రం అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూడగా ఎవరకు పనులు మొదలు కాగా అట్టి పనులకు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి.

### రోడ్డు పనులు ..
# గోల్‌మాల్!

2 లో..



**నత్తనడకన చేస్తున్న రోడ్డుపనులతో హరిగోస**

**కాంక్రీట్ పనుల్లో కల్తీ జరుగుతుందనే ఆరోపణలు**

**కోట్ల నిధులతో మంజూరైన పనులు ఇప్పట్లో అయ్యేనా ..?**

**అధికారులు రారు .. నాణ్యతను పట్టించుకోరు ..?**

**ఇసుక ఎక్కువ .. సిమెంట్ తక్కువ .. అక్కడక్కడ తెరపలు, తెరపలు**

మేడారం, ప్రభాతవార్త : ప్రయాణికులకు మెరుగైన రవాణా, ప్రమాదాలు చోటుచేసుకోకుండా మంజూరైన రోడ్డు పనులు గోల్‌మాల్ ఏనా .. అనే ప్రశ్నిస్తున్నారు. శతాబ్దాల కాలంగా రోడ్డు ఇరుకుగా ఉండడంతో తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డు పనులు ప్రారంభం కాగానే పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ మేడారం అర్చిగేటు అవతలి నుండి చేసుకొస్తున్న పనుల్లో బస్టాండ్ దాటగానే నాణ్యత లేకుండా పోయిందంటున్నారు.

## వన్య ప్రాణులను చంపితే కఠిన చర్యలు



16లో..

పస్ర , ప్రభాతవార్త:
పంట రక్షణకు కరెంటు తీగలు అమర్చరాదని, వన్య ప్రాణులను చంపితే కఠిన చర్యలు తీసుకుంటామని, పసర ఎస్సై షేక్ మస్తాన్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా చల్వాయి మరియు బసాపూర్ పంచాయితీ కార్యాలయలలో సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగింది.

# వడ్డీ భారం.. రైతులు ఆగం!

మొదటి పేజీ తరువాయి

అయినా... రుణమాఫీ కోసం రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీని అమలు చేస్తోంది. అయితే కొందరు రైతులు తమకు మాఫీ రావడం లేదని అధికారుల వద్ద తరుచు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక కారణాలతో రైతులకు మాఫీ కావడం లేదు. కొందరు రైతుల ఖాతాలు యాక్టివ్‌గా లేకపోవడం, మరి కొందరికి మెసేజ్‌లు వచ్చినా డబ్బు ఖాతాల్లో జమ కాకపోవడం, కొందరి రైతులకు ఒకటి కంటే ఎక్కువ ఖాతాలుండటం, మరి కొందరి అకౌంట్లు ఫ్రీజ్ చేయడం తదితర కారణాలతో రైతులు రుణమాఫీకి దూరమవుతున్నారు. రుణమాఫీపై కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో వినతిపత్రాలు అందజేస్తున్నారు. రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం తరుచు చెపుతుండటంతో చాలా మంది రైతులు నాలుగైదు ఏళ్లుగా లక్షలోపు ఉన్న తమ రుణాలను రెన్యూవల్ చేసుకోలేదు. దీంతో వారికి ఏటికేడు వడ్డీ భారం పెరిగి అప్పు తడిసి మోపెడైంది. ఇపుడు రుణమాఫీ వచ్చినా వడ్డీ అసలుకు కలిసి సగమైనా సరిపోని పరిస్థితి నెలకొంది. సాధారణంగా రైతులు తీసుకునే పంట రుణాలను పంట కాలంలో రెన్యువల్ చేసుకుంటే 4 శాతం వడ్డీ పడుతుంది. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనే ఆశతో రైతులు రెన్యూవల్ చేసుకోకపోవడంతో వడ్డీ భారం రెండు మూడింతలై అప్పు కుప్పగా పెరిగిపోయింది. బ్యాంకులో తీసుకున్న అప్పుతో సమానంగా వడ్డీ సైతం పెరిగింది. దీంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

### మెసెజ్‌లు వస్తున్నా.. బ్యాంక్ బ్యాలెన్స్ సున్నా..!

2018 డిసెంబర్ 11కు ముందు పంట రుణాలు తీసుకున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ వర్తింపజేస్తుంది. అయితే ఈలోపే కొందరు పంట రుణాలు చెల్లించి బా ్యంకు ఖాతాలు రద్దు చేసుకున్నారు. ఇతర కారణాలతో కొంతమంది ఖాతాలు క్లోజ్ చేసుకున్నారు. ఇలాంటి రైతుల ఖాతాలలో రుణమాఫీ డబ్బు జమ కావడం లేదు. ప్రభుత్వం డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసినప్పటికీ అవి రైతుల అకౌంట్లలో పడటంలేదంటున్నారు. రుణమాఫీ అయినట్లు రైతులు ఖాతా సమయాల్లో బ్యాంకుల్లో ఇచ్చిన ఫోన్లకు మెసేజ్‌లు వస్తుండటంతో వారు బ్యాంకులకు వెళ్లి చెక్ చేస్తే అకౌంట్లలో డబ్బులు పడలేదంటున్నారు. అలాగే వ్యవసాయ పెట్టుబడుల కోసం చాలా మంది రైతులు బ్యాంకుల్లో అగ్రికల్చరల్ గోల్డ్ లోన్ (బంగారం తాకట్టు రుణాలు) తీసుకుంటారు. ఇలా గ్రామీణ ప్రాంతాల్లో తీసుకునే రుణాలకు కూడా మాఫీ వర్తిస్తుంది. అర్బన్, మెట్రో ప్రాంతాల్లో తీసుకు వారికి వర్తించదు. కానీ ఈసారి ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో రుణాలు తీసుకున్న వారికి మాఫీ గురించి స్పష్టమైన ఆదేశాలు రాలేదు. అలాగే ఒకే రైతుకు రెండు, మూడు బ్యాంక్ అకౌంట్లుఉండి వాటికి ఆధార్‌కార్డు అనుసంధానం కావడంతో అలాంటి వారికి సైతం మాఫీ డబ్బు జమ కావడం లేదు. నిజానికి రైతులకు వేర్వేరు బ్యాంకుల్లో ఎన్ని అకౌంట్లు ఉన్నా వారు పంట రుణం తీసుకున్న బ్యాంకు అకౌంట్లో రుణమాఫీ డబ్బు జమ కావాల్సి ఉంది.

# రోడ్డు పనులు .. గోల్‌మాల్!

(మొదటి పేజీ తరువాయి..)



చిప్స్‌లో సిమెంట్ తక్కువగా ఇసుక ఎక్కువగాను కలిపి పనులు చదును చేశారని విమర్శలు వస్తున్నాయి. వ్యవసాయ శాఖ భవనం ముందట నుండి బస్టాండ్ పక్కనే గల యాపచెట్టు వరకు పోసిన పనుల్లో పైవిధంగా నాణ్యత లేదు. ఇదిలా ఉండగా పోలీసు స్టేషన్ నుండి ఎంపీడీవో ఆఫీస్ దాక చేసిన పనుల్లో కేవలం చిప్స్ మాత్రమే పోశారు. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి రోడ్డు పనుల్లో చిప్స్ అంతా కొట్టుకపోయింది. వరద తాకిడికి కొట్టుక పోవడంతో కందకం వలనే ఏర్పడిందంటున్నారు.

### అధికారులు రారు ... నాణ్యత పట్టించుకోరూ ..

రోడ్డు పనులను చూడాల్సిన అధికారులు చూసేందుకు రాలేదు. అధికారులు పట్టించుకోవడం లేదని పనులను కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కోట్ల నిధులతో చేపట్టిన పనులను పరిశీలన చేయాల్సి ఉంది. కానీ పనులను పట్టించుకోకపోవడంతో పనులు ఇష్టారాజ్యంగా చేస్తున్నారని కాలయాపన చేస్తుండడంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. అధికారులు కాంట్రాక్టర్‌లతో కుమ్మక్కయ్యారనే విమర్శలు వస్తున్నాయి. ఇదే అదునుగా భావించిన కాంట్రాక్టర్ పనుల వద్ద లేకుండా గుమస్తాలతోనే నడిపిస్తున్నారు. రోడ్డు పనులు ఎంత ఘోరంగా ఉన్నాయో చూపరులను ముక్కున వేలేసే విధంగా ఉన్నాయంటున్నారు. పనులు ఇలా చేయడంతో కోట్ల నిధులు గోల్‌మాల్ చేయడం విమర్శలకు తావిస్తుంది. కోట్ల నిధులు కొల్లగొట్టే విధంగా కాంట్రాక్టర్లు పాల్పడుతున్నారని అంటున్నారు. హైవే రోడ్డు విస్తరణ కోసం చేపట్టిన రోడ్డు పనులు మండల కేంద్రంలోనే నాణ్యత లేకుండా చేస్తే మారుమూల గ్రామంలో చేపట్టిన పనులు ఇంకే విధంగా చేస్తారని అంటున్నారు.

### రోడ్డు పనులు ఇప్పట్లో అయ్యేనా ..?

ఈ రోడ్డు పనులు ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా లేవని, కేవలం కాంట్రాక్టర్ల లాభాపేక్ష, అధికారులకు కాసుల పంట అనే విధంగా ఉన్నాయని, ఇప్పట్లో అయ్యేనా అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలానికి రోడ్డు మంజూరైతే పనులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అంతేకాకుండా రెండు రోజుల క్రితం మేడారాన్ని సందర్శించిన ఇద్దరు మంత్రులు కూడా హైవే రోడ్డు పనుల కోసం ఏ విధంగా ఉన్నాయోనని ఆరా తీశారు. సంబంధిత శాఖ అధికారులను సమీక్షా సమావేశంలో అడిగారు. ఈ రోడ్డు పనులను చూస్తే ఇప్పట్లో అయ్యే విధంగా లేవని, పలువురు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు పనులు విమర్శలకు తావిచ్చినట్లు అయితే మంజూరైన నిధులను నిలిపివేయాల్సి వస్తుందని సంబంధిత శాఖ అధికారులను హెచ్చరించారు.

## రెడ్డి బజార్ వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమం

గోవిందరావుపేట ప్రభాతవార్త:



మండలంలోని పసర గ్రామంలోని రెడ్డి బజార్ వినాయక మండపంలో ఆదివారం పిఏసిఎస్ డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యకమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై అక్కడికి వచ్చిన ప్రజలతో పరిచయాలు పెంచుకొన్నారు. ఎన్నికల వాతావరణం ప్రారంభం కావడంతో అన్నదాన కార్యక్రమాలకు రాజకీయ నాయకులు హాజరు పెరిగింది. టీఆర్ఎస్ పార్టీ ములుగుజిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు స్థానిక జెడ్పిటీసీతో కలిసి వినాయకుని ఆశీర్వాదం తీసుకొని అన్నదానానికి హాజరైన ప్రజలతో మాట్లాడారు.

## గోవిందరావుపేట మండల కమిటీ సభ్యులు ఖరారు



గోవిందరావుపేట ప్రభాతవార్త: గోవిందరావుపేట మండల కమిటీ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ములుగుజిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ప్రకటించారు. ఆదివారం మండల కేంద్రంలో పోరాడు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో కాంగ్రెస్ మండల కమిటీ సభ్యుల జాబితాను జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ వెల్లడించారు. మండల అధ్యక్షుడిగా పాలడుగు వెంకటకృష్ణ గతంలోనే ప్రకటించగా తాజాగా మండల ఉపాధ్యక్షులుగా మండది ఉత్తరయ్య, గాందర్ల సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా తెల్ల హరిప్రసాద్, మండల ప్రచార కార్యదర్శిగా గోపిదాసు ఏడుకొండలు, మండల కార్య నిర్వహణ కార్యదర్శిగా ముండ్రాతి ప్రవీణ్, మండల కోశాధికారిగా మాచినేని రాజారావు, మండల కార్యదర్శులుగా మూడ్ ప్రతాప్ సింగ్, తేజావత్ టాక్యా మండల సహాయ కార్యదర్శిగా కోరం రామ్మోహన్, మండల కార్యవర్గ సభ్యులుగా మంగ నరసింహ, బొమ్మినేని కోమురా రెడ్డి, వలసాని కవిందర్..తోలెం రామారావు, వజ్జ సాంబయ్య, ఎట్టి సందీప్, బానోత్ లాలు నాయక్‌లను ఎంపిక చేసి మొత్తం 16 మందితో పూర్తిస్థాయిలో మండల కమిటీ సభ్యులను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి పడిగ పార్వతి, జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శులు సూదిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేకర్, జిల్లా కార్యదర్శులు దేపాక కృష్ణ, సూదిరెడ్డి జయమ్మ, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మీ-అనిల్ యాదవ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎస్.సి.సెల్ పడిదల సాంబయ్య, బీసీ సెల్ కాడబోయిన రవి, ముండ్రాతి ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చరణ్‌పై చర్ల పోలీసుల అక్రమ కేసు, అరెస్టును నిరసిస్తున్నాం

: సిపిఎం ఎల్ ప్రజాపంథా

ఖమ్మం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

గొత్తికోయల సమస్యలపై రేపు భద్రాచలంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా ప్రదర్శన తలపెట్టింది. వారినీ పౌరులుగా గుర్తించాలని, వారికి పోడు హక్కులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్. ఈ డిమాండ్స్ మీద ప్రమరించిన కరపత్రాలను పంచుతూ, రేపటి కార్యక్రమానికి తరలిరావాలని,ప్రచార కార్యక్రమం నిర్వహిసునతన్న సిపిఐఎంఎల్ ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కొండా చరణ్‌ను చర్ల మండల పోలీసులు అరెస్టు చేసి, కావాలని బాంబులు, ఏదో వస్తువులు పోలీసులే తెచ్చి పెట్టి మావోయిస్ట్ అని అబద్ధపు కేసు నమోదు చేసి జైలుకు పంపించారు. పోలీసుల అక్రమ కేసును, అరెస్టును సిపిఐఎంఎల్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం. సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకున్ని, డివిజన్ కార్యదర్శిని మావోయిస్టు అని కేసు మోపడం భద్రాద్రి పోలీసుల అక్రమ వ్యవహారాలకు నిదర్శనం. డివిజన్ కార్యదర్శినే ఇలా చేస్తే ఇక సామాన్యులపై మోపే కేసులు ఎంత బోగస్‌వో అర్థమవుతుంది. కామ్రేడ్ చరణ్ ఇటీవల వరద బాధితుల సమస్యలపై, చర్ల మండలం సమస్యలపై, ఇసుక మాఫియాపై పోరాటాలు జరిపారు. పోలీసులు ఆ కక్షతోనే ఈ అక్రమ కేసు నమోదు చేశారు. దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై ప్రభుత్వం అయిష్టత

ఖమ్మం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేకనే ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తున్నదని, ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు ఇలాఖాలతో పాటు అన్ని జిల్లాల్లో లేని అనుమతులు ఖమ్మంలోనే ఎందుకని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ప్రకారం వెంటనే జర్నలిస్టులందరికీ ఉచితంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో తెలంగాణ రాక ముందు హామీలు ఇచ్చారని, తెలంగాణ వచ్చినాక గత పది సంవత్సరాలుగా హామీలు ఇస్తున్నారే కానీ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. పాత్రికేయ సంఘాలు చాలా కాలంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని, అదే విధంగా సిపిఎం పార్టీ కూడా అనేక సందర్భాల్లో ఈ సమస్య ప్రస్తావించామని, జర్నలిస్టుల సమస్యల కోసం జిల్లా వ్యాప్తంగా ధర్నా కార్యక్రమం నిర్వహించామని, సిపిఎం పార్టీ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై ధర్నా చేసిన రోజే అనేక సంఘాలు సంఘీభావం తెలిపాయని అన్నారు. ప్రభుత్వం నుండి కూడా హామీ ఇచ్చారని, రెండు జర్నలిస్టు మహా సభల్లో పాల్గొని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, జిల్లా మంత్రి హామీ ఇచ్చారని, మూ డు నెలల్లో సమస్య అయిపోతుందని అన్నా రని తెలిపారు. పది నెలలు కావస్తున్నా ఇంకా కార్యచరణ దాల్చలేదని, మొదట ఐదు ఎకరాలు, తరువాత 23 ఎకరాలు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చినా ఆగిపోయాయని, అసలు ఎప్పుడిసానతరో తెలియని ప రిస్థితి ఉందని తెలిపారు. ఎన్నికల సమయం దగ్గర పడిందని, ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తే ఇండ్ల స్థలాలు ఇవ్వడం సాధ్యం కాదని, ఎన్ని కలు అయిపోయిన తర్వాత హామీలు ఇచ్చి నవారు, వా గ్దానం చేసినవారు ఉంటారనే గ్యారెంటీ లే దని, మళ్లీ సమస్య మొదటికి వచ్చే అవకాశం ఉందని అన్నారు.

# జిల్లాకేంద్రంలో సర్దార్ పాపన్న విగ్రహం ఏర్పాటు చెయ్యాలి

మహబూబాబాద్ (నెహ్రూసెంటర్ ) సెప్టెంబరు24ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో సర్దార్‌పాపన్న విగ్రహాంఏర్పాటు చెయ్యాలని జిల్లాగౌడ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. అదివారం జిల్లాగౌడసంఘం అద్యక్షులు జెర్రి పోతుల వెంకన్న అధ్యతన జరిగిన సమావేశానికి తెలంగాణ వర్కింగ్ ప్రసిడెంట్ గట్టురమేష ్‌గౌడ్ హజరైయ్యారు. ఈసమావేశంలో గౌడ కులస్థులకు రెండు ఎకరాల స్థలం కమ్యూనిటి హాలుకు,తాటి ఈత చెట్లు నాటడం కోసం ప్రతి గ్రామంలో 10ఎకరాలు కెటాయించాలి.వైన్స్‌లో గౌడ కులస్థులకు 50శాతం కెటాయించాలి ప్రతి జిల్లాకు నీరకేఫ్‌కెటాయించాలని సమావేశంలో సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా గౌరవ అద్యక్షులుగా సలహాదారుగా బిక్కివెంటేశ్వర్లు గౌడ్, కార్యదర్శిగా అనిరపువెంకన్న గౌడ్,కోశాదికారిగా జలగం వెంకన్న గౌడ్, అట్లనే డివిజన్ అద్యక్షులుగా సమ్మెటవెంకన్న గౌడ్ ,ఉపాద్యక్షులుగా మండశ్రీనివాస ్‌గౌడ్,రాంపల్లిరవిగౌడ్. ప్రదాకార్యదర్శిగా అనేపురం వెంకన్నగౌడ్,జెర్రిపోతులవెంకన్న గౌడ్ యువజన సహాయ అద్యక్షులుగా అయిలీ సంతోష్ గౌడ్‌లను ఎన్నుకోవడం జరిగింది.

# సమ్మెను ఆపే ప్రసక్తే లేదు..

**-అణిచివేత ధోరణి ఆపాలి**

**-ఎంత భయపెడితే అంత సమ్మెను ఉధృతం చేస్తాం**

**-ఏఐటయుసి రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలని నిరవధికంగా చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరుకోగా అంగన్‌వాడీల డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆదివారం సమ్మె నిర్వహించారు. ఈ మేరకు ఏఐటయుసి రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి మాట్లాడుతూ ఎండనక వాననక లెక్క చేయకుండా టెంట్ కింద కూర్చుంటూ అనారోగ్యం పాలవుతున్న కూడా నిరహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నాలుగురోజుల క్రితం కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన స్పందించడం లేదని వారు తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తూ తాళాలు పగులగొడుతూ భయపెడుతున్నారాని తెలిపారు. మీరు ఎంత భయపెడితే అంత సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వంకు తెలియజేశారు. అంగన్‌వాడీలను పర్మినెంట్ చేస్తూ కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిఆమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు భాగ్యలక్ష్మి, నజీమా,మాదస్తు లక్ష్మి, సుమలత, దీప, సంధ్యారాణి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సుకు మెట్‌పల్లి న్యాయవాది

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సుకు మెట్‌పల్లి మండలంలోని వెంపేట గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది అల్లూరి దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి సమావేశానికి భారత ప్రధాన మంత్రి నరే ంద్ర మోడీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, అమిత్‌షా, కేంద్ర హోం శాఖ మంత్రి, కేంద్ర న్యాయశాఖ మంత్రి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, వివిధ దేశాల నుండి న్యాయవాద ప్రతినిధులు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాదులు అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మెన్ మిశ్రా, తెలంగాణ హైకోర్టు



అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయండి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు**

**పోతిపెద్ది కిషన్ రెడ్డి**

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని నియోజక వర్గంలో బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద యాత్రను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి కోరారు. ఆదివారం ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని తన స్వగృహంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్‌తో కలిసి నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు విలేకరుల మాట్లాడుతూ ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా నుంచి సోమవారం జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ప్రజా ఆశీర్వాద యాత్రను మొదలు పెడుతారని తెలిపారు. అడవీ శ్రీరాంపూర్



మీదుగా ఖమ్మంపల్లి బ్రిడ్జీ ద్వారా మల్హార్ మండలం చేరుకుంటారని తెలిపారు. నియోజక వర్గంలోని 11 మండలాల్లో 311 కిలోమీటర్ల మేర ఈ ప్రజా ఆశీర్వాద యాత్ర జరుగుతుందని తెలిపారు. సోమవారం నుంచి 15 రోజుల పాటు ఈ ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగుతుందని చెప్పారు. చివరగా మంథనిలో ఈ ప్రజా ఆశీర్వాద యాత్ర ముగుస్తుందని తెలిపారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను రానున్న ఎన్నికల్లో గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రజా ఆశీర్వాద యాత్రను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విబేధాలు లేవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు అల్లం తిరుపతి, సర్పంచ్‌లు సిరికొండ బక్కారావు, తుంగాని సమ్మయ్య యాదవ్, మేడగోని సతీష్, వేల్పూరి సంపత్ రావు, ఎర్రం శారద సదానందం, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద అన్నదానాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని పలు గణేష్ మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. మండలంలోని పలు గ్రామాల్లో దాతలు ఈ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా బసంతనగర్ వర్కర్స్ కాలనీలో జరిగిన కార్యక్రమానికి కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి, మాజీ కార్మిక నాయకుడు కౌశిక హరి, హాజయ్యారు. కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. వర్కర్స్ కాలనీతోపాటు జె టైప్‌లో కూడ జరిగిన అన్నదాన కార్య క్రమానికి బయ్యపు



మనోహర్ రెడ్డి, కౌశిక హరి హాజరయ్యారు. వర్కర్స్ కాలనీలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కంపెనీ కార్మికుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నేరాలు-దారుణాలు

# నర్సంపేటలో వడ్డేర ఒబాన్న విగ్రహం ఆవిష్కరణ

నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



పట్టణంలోని పాఖాల్ రోడ్డు సెంటర్‌లో స్వతంత్ర్య సమారయోధుడు వడ్డేర కులస్తుల ఆరధ్యదైవం ఓబన్న విగ్రహాన్ని ఆదివారం మున్సిపల్ చైర్మన్ గుంటి రజనీ కిషన్, వడ్డేర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఐలుమల్లు లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, యూత్ అధ్యక్షుడు రాయిడీ దుష్యంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, 15వ వార్డు కౌన్సిలర్ ఓర్సు అంజలి అశోక్, నాయకులు రాణాప్రతాప్ రెడ్డి, బండి రమేష్ శ్రీధర్ రెడ్డి, వడ్డేర సంఘం నాయకులు ఓర్సు తిరుపతి, శివరాత్రి స్వామి, సంపంగి సాలయ్య, దారంగుల నగేష్, దారంగుల కొమురయ్య, రాపోలు వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆకాల వర్షానికి దెబ్బతిన్న పంటల పరిశీలన



పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న పంటలను బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఏడుమోటలపల్లి గ్రామంలో వర్షానికి పడిపోయిన వరిని పరిశీలించారు. రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నగావత్ తిరుపతి నాయక్, నాయకులు జీవన్ నాయక్ తదితరులు పరిశీలించారు.

# బూత్ కమిటీల పరిశీలన

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండల కేంద్రంలో స్వశక్తికరణ్ అభియాన్‌లో భాగంగా బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనకల్ నవీన్ బూత్ కమిటీలను ఆదివారం పరిశీలించి నాయకులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి, బతికపల్లి ఎంపిటీసీ సభ్యులు చింతకింది అనసూర్య, జిల్లా అధికార ప్రతినధి మర్రిపెల్లి సత్యం, నాయకులు కొత్తూరి బాబు, సంకిటి రవీంధర్ రెడ్డి, పల్లె మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కనపడితే సమాచారం ఇవ్వండి

**- దొంగతనాలకు పాల్పడ్డ వారి ఫొటోలు**

**సిసి ఫుటేజ్ ద్వారా విడుదల**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతుండగా, అందుకు సంబంధించిన ఫొటోలను చందుర్తి పోలీసులు సిసి ఫుటేజ్‌లను విడుదల చేశారు. గత వారం రోజుల క్రితం మండలంలో మూడపల్లి అనుబంధ గ్రామం గోస్కులపల్లిలో రెండు ఇండ్లలో చోరీకి పాల్పడి బంగారు ఆభరణాలు అపహరించారు. తాజాగా శనివారం మల్యాల గ్రామంలో ఓ ఇంట్లో చొరబడి ఏడు తులాల బంగారు ఆభరణాలను అపహరించారు. ద్విచక్ర వాహనాలపై నెంబర్ ప్లేట్ లేకుండా మూతికి దస్తి ధరించి వెళ్తుండగా, ఇట్టి ఫొటోలు సిసి కెమరాకు చిక్కాయి. ఎవరికైనా వీరు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మీడియా ద్వారా కోరారు.

# జాతీయ రహదారులను మరమ్మతు చేయాలని బిఎస్పీ డిమాండ్

**-కాటారం కూడలిలో బిఎస్పీ ఆధ్వర్యంలో రాస్తారోకో**



కాటారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

వరంగల్ నుండి కాళేశ్వరం వరకు ఉన్నటు వంటి జాతీయ రహదారులను మరమ్మతు చేయాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో కుల సంఘాల నాయకులను కలుపుకొని గారెపల్లి ప్రధాన కూడలి అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వచ్చిన బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్ మాట్లాడుతూ..భూపాలపల్లి నుండి కాళేశ్వరం వరకు ఉన్న జాతీయ రహదారి, కాటారం నుండి మంథని వరకు ఉన్నటువంటి రహదారులకు మరమ్మతులు జరిపించాలని కోరారు. అదేవిధంగా భూపాలపల్లి నుంచి కాళేశ్వరం, కాటారం నుండ ఇమంథని వరకు ఉన్న రహదారులు నాణ్యత లేని రోడ్లు వేయడం వల్ల అడుగడుగునా గుంటలు పడి, ఇసుక లారీల అధిక లోడ్లతో ఇసుక, బొగ్గును ఈప్రాంతాల ద్వారా వివిధ ప్రాంతాలకు తరలించడంతో రహదారులు గుంటలు పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారి ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కోంటూ అనేక రకాల ప్రమాదాలకు గురై ఆయా చోట్లల్లో ప్రమాదాలకు గురై చనిపోయిన సందర్భాలు ఉన్నాయని వాపోయారు. ఈప్రాంతం నుంచి ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మన్లు ఉన్నప్పటికీ కూడా రహదారులు ఈస్థితిలో ఉండటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. భూపాలపల్లి నుండి కాళేశ్వరం వరకు ఉన్నఉటువంటి జాతీయ రహదారి అదేవిధంగా కాటారం నుండి మంథని వరకు ఉన్నటువంటి రహదారిని తక్షణమే సంబంధిత అధికారులు, నాయకులు సంబంధించిన మరమ్మతులు జరిపించి వాహనదారులకు ప్రజలకు మేలు చేసే దిశలో ఆలోచన చేయాలని, లేనిపక్షంలో బిఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తాం అన్నారు. ఈకార్యక్రమంలో మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిళ్ల రాకేష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్‌కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఏట సంపత్, సీనియర్ నాయకులు వాసంపల్లి వేణు, యువైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు వక్కల బాపు, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పొట్ట పోషయ్య, మారుపాక వెంకటస్వామి, లడ్డు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## లీకేజీల ప్రభుత్వాన్ని గద్దె దించాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్**



చిట్యాల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో పేపర్ల లీకేజీ పరంపర కొనసాగుతుందని, లీకేజీల ప్రభుత్వాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు రానున్న ఎన్నికల్లో గద్దె దించాలని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..నిధులు, నీళ్లు, నియామకాల ముసుగులో అప్పటి టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని హామీలు ఇచ్చి అధికారం దక్కగానే వాటిని విస్మరించిందని ఆరోపించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించకుండా పోవడం వల్ల ఒకసారి లీకేజీ, మరోసారి కోర్టు రద్దు చేసే వ్యవస్థకు ప్రభుత్వం దిగజారిందని మండిపడ్డారు. నిరుద్యోగ యువతీ యువకులు గంపెడు ఆశలతో ప్రభుత్వ కొలువు కొట్టాలని ప్రయివేటు ఉపాధి అవకాశాలను రద్దు చేసుకొని కోచింగ్‌లోకి వెళ్లి ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా డిఎస్సీ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 5వేల ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు ప్రకటనలు జారీ చేయడం అవివేకమన్నారు. సిఎం కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీ మేరకు 13వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## కేవిపిఎస్ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

**-కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్**



కాటారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

అక్టోబర్ 2న జరగబోయే కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్, మండల అధ్యక్షుడు కాసిపేట కుమార్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మహేందర్ మాట్లాడుతూ..ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన కోసం అక్టోబర్2, 2998లో కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి భారత రాజ్యాంగం ఖూనీ చేయబడుతుందని దానికి నిదర్శనం మొన్న జరిగిన కొత్త పార్లమెంట్ ప్రారంభ సభలో సభ్యులకు ఇచ్చిన రాజ్యాంగ పీఠికలో సామ్యవాదం లౌకితత్వం అనే అంశాలను తొలగించడమే అని సనాతన ధర్మం పేరుతో రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని కొనసాగించాలని ప్రయత్నం చేస్తున్నారని, రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి కేవిపిఎస్ అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు.

## గణేష్ నగర్‌లో గణపతి వద్ద మహా అన్నదానం

కాటారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లి చింతకాని ఎక్స్ రోడ్ గణేష్‌నగర్‌లోని పాడి రమేష్ గృహం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, ఇబ్రహీంపల్లి సర్పంచ్ దబ్బెట సరోజన-రాజేష్, చింతకాని మాజీ సర్పంచ్ మండల లక్ష్మారెడ్డి, గణేష్‌గనర్ కాలనీ అధ్యక్షులు బీర్ల సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి పాడి రమేష్, కోశాధికారి కోటేశ్వర చారి, దొమ రమేష్, గౌరవ అధ్యక్షులు ఈటా రెడ్డి, ప్రచార కార్యదర్శులు తాళ్ల సత్తిరెడ్డి, వావిళ్ల సారయ్య, గణేష్ నగర్ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



## కళశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు



మల్హర్‌రావు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మద్దెల రవీందర్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఎన్ఎస్ఎస్ పిఓ రవీందర్ మాట్లాడారు. ఎన్ఎస్ఎస్‌లో చేరడం వల్ల విద్యార్థుల్లో సేవాభావం, సోదర భావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్, అధ్యాపకులు నరేందర్, వెంకటరెడ్డి, కరుణాకర్, భరత్ రెడ్డి, రమేష్, సీనియర్ అసిస్టెంట్ రాములు, సబార్డినేట్ షబ్బీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

కాటారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ప్రబలుతున్న వ్యాధుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపల్లి సబ్‌సెంటర్ పరిధిలో మద్దులపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆశాలు, ఏఎన్ఎంలుప్రతి ఒటికి తిరిగి వివరాలు తెలుసుకొని రక్తపూతలు తీశారు. డెంగీ జ్వరాలు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలని తెలిపారు. ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మౌనికతో పాటు, ఏఎన్ఎం నాగరాణి, ఆశలు పార్వతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఎస్సీసెల్ మండల ప్రధాన కార్యదర్శిగా రాజు



రేగొండ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ఎస్సీసెల్ మండల ప్రధాన కార్యదర్శిగా నారాయణపురం గ్రామానికి చెందిన బొల్లారపు రాజును ఏకగ్రీవంగా నియమించినట్లు మండల అధ్యక్షులు వారణాసి అజయ్ తెలిపారు. ఆదివారం రేగొండ మండలకేంద్రంలో ఎస్సీ సెల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించినట్లు అజయ్ తెలిపారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ ఆదేశాల మేరకు బొల్లారపు రాజును నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎస్సీ సెల్ మండల ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రాజు మాట్లాడుతూ..తన మీద నమ్మకంతో ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈసమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విషజ్వరాల భారిన పడుతున్న ప్రజలు..

**-దోమల నివారణకు చర్యలు చేపట్టని కాటారం జీపి**



కాటారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

వర్షాకాలం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా, కాటారం గ్రామ పంచాయతీలో ఇంతవరకు దోమల మందు స్ప్రే చేయలేదని వార్డు సభ్యులు కొట్టె శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు చీమల రాజు ఆదివారం ప్రకటనలో ఆరోపించారు. గ్రామ పంచాయతీలోని వీధులన్నీ బురదమయమై, గుంతలలో నీరు పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు. దీంతో ప్రజలు దోమల భారిన పడి ఎంతో మంది విషజ్వరాలతో బాధపడుతున్నారన్నారు. పేదప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. ఉన్న డబ్బంతా ఆసుపత్రుల పాలు చేస్తూ తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. గ్రామ పంచాయతీ నిర్లక్ష్యం మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అయినా కూడా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కావున వెంటనే జిల్లా కలెక్టర్ కల్పించుకొని గ్రామంలో దోమల మందు స్ప్రే చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## మహా అన్నదాన కార్యక్రమం

గణపురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని కొత్తపల్లిలో విశ్వబ్రాహ్మణ కాలనీలోని యువసేన యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ డైరెక్టర్, జిల్లా రైస్ మిల్లర్ అధ్యక్షుడు కోరె రవి-రజిత దంపతులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూజలు చేసిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు చిలుమోజు రాజు, చిరుమోజు కిరణ్, బాలాజీ, నవీన్, వద్దూరి రమేష్, కేసోజు దేవేందర్, రాజు, శిలవంతులు సాయికృష్ణ, దామ ప్రవీణ్, శరత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

### బెస్ట్ టీచర్స్ అవార్డు కార్యక్రమంలో నాయిని

**హన్మకొండ,ప్రభాతవార్త**

విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందం రెడ్డి అన్నారు.ఆదివారంహన్మకొండ బాలస ముద్రం ప్రెస్క్లబ్‌లో తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ టీచర్స్ అవార్డు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందం రెడ్డి హాజరయ్యారు.బెస్ట్ టీచర్ ్సగా ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రశంశా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువును లోకానికి పరిచయం చేసింది అమ్మ మొదటి గురువైతే గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పిందినాన్న రెండు గురువు అన్నారు.ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి విద్యాబుద్దులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అందుకే పెద్దలు మాతృదేవో భవ,పితృ దేవో భవ ఆచార్య దేవోభవ అన్నారన్నారు.ప్రతి వ్యక్తి జీవితంలో గురువు పాత్ర చాలా ముఖ్యమైందన్నారు.పిల్లలకు ఏది తప్పో ఏది ఒప్పో చెప్పి బుద్ధిమంతులుగా మార్చే వ్యక్తులు టీచర్లు అని కొనియాడారు.కార్యక్రమంలో



కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు,ఐఎన్టీయూసి హన్మ కొండ జిల్లా అధ్యక్షుడు కూర వెంకట్, అసిస్టెంట్‌ప్రొఫెసర్ తిరునహరి శేషు,చదలవాడ మల్లికార్జున్‌రావు,రిటైర్డ్ ప్రిన్సిపల్ వెంకటనా రాయణ, ప్రిన్సిపల్ బైరి ప్రభాకర్,మాజీ సర్పంచ్ రమేష్,లీగల్ అడ్వైజర్ రాజేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని నేటినుంచి విధుల బహిష్కరణ

### - నిరవధిక సమ్మెకు పిలుపు

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ పిలుపునిచ్చారు. ఆదివారం యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులతోజరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 143రోజులనుంచి కూడా విశ్వ విద్యాలయాలలో అనేక విధాలుగా సదస్సులు, రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్, నిరసనలు రిలే నిరాహార దీక్షలు చేసినా గతంలో అనేకసార్లు యూనివర్శిటీ అధికారులను ప్రభుత్వ అధికారు



లను, విద్యాశాఖ మంత్రులను, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ కలవడం జరిగిందని అయినా నేటి వరకు కూడా సమస్యపరిష్కారం కాకపోవడం మూలంగా గత్యంతరం లేని పరిస్థితులలో రేపటినుంచి 12విశ్వవిద్యాల యాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరు తమ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు పోతున్నామని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను ఏవిధంగా అయితే రెగ్యులరైజ్ చేశారో అదేవిధంగా యూనివర్శిటీలలో పనిచే స్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు 1445మందిని రెగ్యులర్ చేయాలని చెప్పి పిలుపునివ్వడం జరిగిందన్నారు. రేపటినుంచి కాంట్రాక్టు అధ్యాపకులు అందరు కూడా తమ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు వెళ్లుతున్నామని, సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ జరుపుల చందులాల్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సంగీత్‌కుమార్, డాక్టర్ జి.రమేష్, డాక్టర్ రఘువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**హన్మకొండ,ప్రభాతవార్త**

బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.ఆదివార ం 48వ డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వ హయంలో ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కొనసాగుతుందన్నారు.48వ డివిజన్ పరిధిలో ఇప్పటికే 20కోట్ల నిధులతో సీసీ రోడ్లు,డ్రైనేజీలను నిర్మించడం జరిగిందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఎమ్మెలే ్యగా ఉన్నానని నాడు నియోజకవర్గ అభివృద్ధికి మొత్తానికి కూడా ఐదు కోట్ల నిధులు రాలేదని కానీ నేడు ఒక్కో డివిజన్‌లో 20కోట్ల నుండి 50 కోట్ల నిధుల అభివృద ్ధి పనులకు ఖర్చు చేయడం జరిగిందన్నారు.గత పాలకుల హయంలో జరిగింది ఏమీలేదన్నారు.ఎన్నికలు వస్తున్నాయి అందరూ వస్తారుకానీ కరోనా సమయంలో కష్టకాలంలో నేను ప్రజల మధ్య ఉన్నానని అన్నారు.అన్ని వర్గాలకు అండగా ఉంటానని కార్యకర్తల సంక్షేమానికి పాటుపడ ుతానని అన్నారు.అనంతరం కార్యకర్తలతో కలిసి భోజనం



చేశారు.వారి సాధకబాధకాలు తెలసు కొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్,డివిజన్ అధ్యక్షులు హరినాథ్,

# వినాయకుడికి పూజలు చేసిన మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో యువజన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, ఉపసర్పంచ్ గుడి యుగేందర్ రెడ్డి, గజవెల్లి శేఖర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

**రాయపర్తి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

మండలంలోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి ఎల్ల గౌడ్ కాలుకి సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుండగా ఆదివారం రాష్ట్ర పంచాయతీ



రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అదే గ్రామానికి చెందిన గడ్డం విజయ భర్త, కుమారుడు మరణించగా వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# చీఫ్ విప్ దాస్యంను కలిసిన హెక్సావేర్ ఐటీ కంపెనీ ప్రతినిధులు



**హన్మకొండ,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌ను హెక్సావేర్ ఐటీ కంపెనీ ప్రతినిధులు ఆదివారం రోజున కలిశారు.హైదరాబాద్ తర్వాత ఐటీ రంగానికి వరంగల్‌ను గమ్యస్థానంగా మారుస్తున్నందుకు చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను హెక్సావేర్ కంపెనీ సీఈవో రాజేష్ ప్రతినిధులతో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్,లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం నుంచి వర్షాకాలం దాకా లోతట్టు ప్రాంతాల పరిష్కారం శూన్యం

**పరకాల,ప్రభాతవార్త**



పరకాల పురపాలక సంఘం పరిధిలోని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన పురపాలక సంఘం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఆ ప్రాంతాలలో డ్రైనేజీలను కబ్జా చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు ఆరోపణలు వినవస్తు న్నాయి.లోతట్టు ప్రాంతాలను కేవలం వర్షాల సమయంలోనే సందర్శించి విస్మరించడం పురపాలకకు వెన్నతో పెట్టిన విద్య.ఇక్కడ కమిషనర్ కేవలం రబ్బర్ స్టాంప్‌గానే మిగిలిపోవడం విడ్డూరం.పరకాల పురపాలక9వ వార్డు ఉప ఎన్నిక జరిగిన సమయంలో రూ.11.20కోట్ల నిధులు లోతట్టు ప్రాంత సమస్యల పరిష్కారానికి నిధులు విడుదలయ్యాయి.అయినా ఆ లోతట్టు ప్రాంతంలోని శ్రీనివాస కాలనీ,మమతానగర్‌లలో కనీసం మట్టి రోడ్డు వేసినా దాఖలాలు లేవు.సైడు కాలువలు కట్టించింది.లేదని ఆ ప్రాంతవాసులు ఆగ్రహం వ ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు దుర్గ ంద భరితమవుతున్నాయి.దోమలు రాజ్యం ఏలుతూ ఇంటోకో రోగిని తయారు చేస్తున్నాయి.ప్రతి ఇంటిలో నేడు రోగులు అవస్థలు పడుతున్నారు.అయినా పురపాలక ఆ ప్రాంతంలో దోమల నివారణ చర్యలు చేపట్టకోవడం పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలం నుంచి వర్షాకాలం వచ్చినా పురపాలకులు తీసుకున్న చర్యలు శూన్యమని ఆ ప్రాంతల్లోని ఖాళీ ప్రదేశాల్లో తుంగ మొలచి దుర్వాసనతో పాటు దోమలకుఆశ్రయం కలి ్పస్తున్నా పురపాలక సంఘం వాటిని తొలగించే చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.

# బాధిత కుటుంబానికి పరామర్శ

**ఐనవోలు,ప్రభాతవార్త**

మండలంలోని కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పైండ్ల సంపత్ తల్లి రాజమ ్మ ఇటీవల మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్‌లు పల్లకొండ సురేష్,ఉస్మాన్ అలీ,కావటి స్వామి,బరిగెల సదానందం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.



# గ్రూప్-I ఎగ్జామ్ టీఎస్ సిపిఎస్సి బోర్డును వెంటనే రద్దు చేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ గుండాల మదన్ కుమార్ మరియు బుర్రి సాగర్ అధ్యక్షతన ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఏమనగా గ్రూప్-1 ఎగ్జామ్ టీఎస్ సిపిఎస్సి బోర్డును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం వస్తే మా బ్రతుకులు మారుతాయని విద్యార్థుల్లోకమంతా ఉద్యమాల బాట పట్టి తిండి తిప్పలు మానేసి పరీక్షలు వదిలేసి రోడ్లమీదకొచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేసి కేసులు సైతం పెట్టినప్పటికీ కేసులు కూడా లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. ఉద్యోగాలు వస్తే మా బతుకులు మా కుటుంబాలు మారుతాయి అనే ఉద్దేశం మీద టిఆర్ఎస్ పార్టీకి ప్రజలంతా ఏకమై పట్టం కట్టినప్పటికీ టిఆర్ఎస్ పార్టీ విద్యార్థులను ఉద్యమ మొదటి నుంచి ఇప్పటికి కూడా మోసం చేస్తూ విద్యార్థుల జీవితాల ప్రాణాలతో చలగాటమాడుతూ రావడం జరిగింది. గ్రూప్ 1 ఎగ్జామ్ రాసి ఎమ్మార్వోలు ఆర్డీవో ఉద్యోగాలు వస్తాయి మా బతుకులు మా కుటుంబాలు మారుతాయి అని తిండి తిప్పలు మానేసి తల్లి చెల్లి మీద ఉన్న బంగారాన్ని కుదబెట్టి కోచింగ్ సెంటర్లో ఫీజు కట్టి ఎగ్జాముకు ప్రిపేర్ అయి ఎగ్జామ్ రాస్తే ఈ కల్వకుంట్ల కుటుంబము దాన్ని మార్కెట్లో ఒక కూరగాయల



లెక్క పిఎస్సీఎస్సీ గ్రూప్ పేపర్ లీక్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు ఒంటరి రాములు, మండల కన్వీనర్ తనుగుల శ్రీకాంత్, గుంటుగా వీరభద్రయ్య పాల్గొన్నారు.

## బోర్డర్ పోలీసుగా ఎంపికైన యువకుడికి సన్మానం



చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
ఇండో టిబిటన్ బోర్డర్ పోలీస్ ఉద్యోగానికి ఎంపికైన మండలం లోని లింగాపురం గ్రామానికి చెందిన కడిదల రాజును ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో యువకుడికి సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ సేవలో యువత ముందు ఉండాలన్నారు. దేశ సేవలో ముందు వరుసలో ఉండి సేవలు అందించాలని దేశ రక్షణలో యువకులే కీలకమని గ్రామంలోని యువకులు మరిన్ని ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకుని తల్లితండ్రులు కడిదెల పద్మ, కట్టయ్య, శ్రీను, గొట్టె ఐలయ్య, పల్లాటి రమేష్, రాజబోయిన కుమార్, నిమ్మనబోయిన రాజు, మూగల రాజుకుమార్, ముదిగొండ బాబు, చేలగోల రాజు, మచ్చిక శ్రీను, ఒరగంటి రత్నాకర్, రెడ్డబోయిన ప్రమోద్, నిమ్మనబోయిన యాకయ్య, రవి, సందీప్, కడిదెల కుమార్, రేణుకుంట్ల వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలో వృద్ధులకు సన్మానం



చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
మండల కేంద్రంలో గల సిఎస్ఐ చర్చిలో ఆదివారం వృద్ధులను ఫాస్టేట్ చైర్మన్ రెవ ఇనుగాల సహోదర్ అయ్యగారు, ఫాస్ట్రేట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బండారి భిక్షపతి వృద్ధులను సన్మానించారు. అనంతరం సహోదర్ అయ్యగారు మాట్లాడుతూ మన ఇంట్లో ఉంటున్న వృద్ధులను గౌరవించాలన్నారు. యోగక్షేమాలు చూడాలన్నారు. వృద్ధుల పట్ల మనం ఏ విధంగా అయితే నడుచుకుంటామో అది చూసి మన పిల్లలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఉంటున్న వృద్ధులు భారమని అనుకో కుడదని అన్నారు. మనం కూడా ఒక రోజున వృద్ధులుగా ఉండవలసిన వారమని భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్ముగారు స్వప్న, కస్నం భాస్కర్, రమేష్, హనూక్, రంజిత్, రవి, శోభన్, అనిల్, మర్రి నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన పలువురు గిరిజన యువకులు



చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
మండలంలోని కల్నాయక్ తండాలో పలువురు యువకులు ఆదివారం బిజెపిలో చేరారు. తండతో పాటు కోనాపురంలో కాంగ్రెస్ బిఆర్ఎస్‌లకు చెందిన యూత్ సభ్యులు ఆంగోత్ భద్రయ్య, గుగులోత్ వీరు, గూగుల్లో రాజు, ఉగ్ర తిరుపతి, రవికుమార్, బానోతు వీరు, బాణత్ సురేష్, భూక్య రమేష్, గుగులు తరుణ్, భూక్య బదులు, బానోతు నరేష్, గుగులోతు తరుణ్, బానోతు నాగరాజ్‌లు చేరగా వారందరికీ మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లబిల్లి సుదర్శన్, మండల కన్వీనర్ దామెరుపుల శేఖర్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ పోతరాజు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ



చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
మిత్రులందరికీ బిఆర్ఎస్ నాయకులు ఆదివారం బియ్యం పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన శ్రీ రామోజు సక్కుబాయి, పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన ఎండి ఆమోద ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కంది కృష్ణచైతన్య రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి తన వంతుగా చెరో కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున 1 క్వింటాలు బియ్యం అందజేశారు. ఈ పరామర్శలో జెడ్పి కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, ఖాదరుపేట ఎంపీటీసీ దారావతు శ్రీను, బిఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట మండల అధ్యక్షుడు కుసుమ నరేందర్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, నాయకులు ఎండి భాషా, ఎండీ అంకుస్, వల్ల భరత్ పాల్గొన్నారు.

## నేడు సొసైటీ వార్షిక మహాసభ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
మండల కేంద్రంలోని చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 66వ వార్షిక మహాసభ నేడు నిర్వహిస్తున్నట్లు సొసైటీ సీఈవో చిట్టి రవి తెలిపారు. సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు అంశాల పైన చర్చించి తీర్మానించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంఘం పరిధిలోని సభ్యులైన రైతులందరూ సమావేశానికి సకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## కొనసాగుతున్న గణనాథుని ఉత్సవాలు

-మండల కేంద్రంలో రంగవల్లి పోటీలు



నల్లబెల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
గత వారం రోజులుగా మండలంలోని అన్ని గ్రామాలలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన, భజన, కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మండల కేంద్రం లోని బీసీ కాలనీలో గణపతి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వాహకులు రంగవల్లి పోటీలను నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన రామిని చంద్రమౌళి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గుండ్లపాడు గ్రామంలోని గణపతి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నవరాత్రి ఉత్సవ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మెపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల కృష్ణ ముదిరాజ్



నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల కృష్ణను ఎన్నుకున్నట్లు మెపా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. మెపా కోసం నిరంతరం పని చేస్తున్న కృష్ణ జాతి అభివృద్ధి కోసం మరింత ఉత్సాహంతో పని చేస్తాడని ఆశిస్తూ పదవి అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం పని చేస్తా అని మెపా కార్యక్రమాలు నచ్చి ఈ కమిటీలో సభ్యులుగా చేరడం జరిగిందని నమ్మన్ని ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## విలీనానికి ముందే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
నర్సంపేట డిపోలో జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జేఏసీ ఆధ్వర్యంలో గోడ పత్రికలను డిపో సెక్రటరీ ఒరుగంటి కొమ్మాలు ఆవిష్కరించారు. కార్మికులకు రావలసిన 2017,2021 పెండింగ్ పేస్కేళ్లను వెంటనే అమలు చేయాలి. 2013 ఏరియల్ బాండ్ డబ్బులు వడ్డీతో చెల్లించాలి. జులై డీఏను అమలు చేయాలి, పీఎఫ్, ఎస్ఆర్‌బిఎస్, ఎస్‌బిటి బకాయిలు వెంటనే చెల్లించాలి, రిటైర్ అయిన వారికి బకాయి ఉన్న డబ్బులను చెల్లించాలి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగయ్య, ఓంప్రకాష్, ఎంప్లాయిస్ యూనియన్ సెక్రెటరీ బండి బాబు, శ్రీకాంత్, ఎమ్మెస్ నారాయణ, శీలత, సరిత, మంద రాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో స్వచ్ సర్వేక్షన్ ర్యాలీ




నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
పట్టణంలోని 6,7 వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజని కిషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ సర్వేక్షణ్‌లో భాగంగా స్వచ్ సండే కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే దోమల వలన అనేక వ్యాధులు వ్యాపిస్తున్నాయని కావున అందరు స్వచ్ సండే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆదివారం మన ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్ర పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు శ్రీదేవి, మినుముల రాజు, మెప్మా ఏడిఎంసి వహీదా ఎస్‌కె, టిఎల్ఎఫ్ అధ్యక్షులు ఆడెపు రమాదేవి, టిఎల్ఎఫ్ ఓబిలు, ఆర్‌పిలు, వార్డు అధికారులు మరియు సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ర్యాలీ

**మండల ప్రకటనతో బిఆర్ఎస్ సంబరాలు**
**సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**
**అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన వైనం**
**బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మణ్ రావు**
**ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**





**ములుగు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలోనే ములుగు జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు అన్నారు. ములుగు జిల్లాలో మల్లంపల్లిని కొత్త మండలంగా సిఎం కేసిఆర్ ప్రకటించడంతో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మల్లంపల్లి పట్టణంలో జాతీయ రహదారి వెంట భారీ రా ్యలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి లక్ష్మణ్ బాబుతో పాటు బడే నాగజ్యోతి ముఖ్య అతిథిగా హాజరుకాగా మండల ప్రజలు వారికి పూలదండలు వేసి సాదరంగా స్వాగతం పలికారు. మల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. మల్లంపల్లి మండలం ప్రకటించడంపట్ల ఈ ప్రాంతంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు హర్శం వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ్ రావు మాట్లాడుతూ మల్లంపల్లి ప్రాంత ప్రజల ఆకాంక్షను తాము మంత్రులు కేటిఆర్, తన్నీరు హరీష్ రావు, దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌ల ద్వారా సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. మల్లంపల్లి ప్రాంతంలోని ప్రజల కోరికను సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకొని వెళ్లగా, ఆయన స్పందించి మండలం ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ సిఎం కేసిఆర్‌తోనే ములుగు జిల్లా అభివృద్ధి జరుగుతుందని, మండలం ఏర్పాటు పట్ల ముఖ్యమంత్రి సానుకూ లంగా స్పందించి మండలం ప్రకటించారని అన్నారు. మల్లంపల్లి మండల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించి కేసిఆర్‌కు కానుకగా ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, మాజీ ఎంపీపీ మసరగాని వినయ్ కుమార్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జీ శీలం మధు, యూత్ జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్, మల్క రమేష్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు రాసమల్ల సురేందర్, ఆత్మ ములుగు చైర్మన్ చంద చక్రపాణి, మల్ల్లంపల్లి సర్పంచ్ చంద కుమార స్వామి, రామచంద్రాపురం సర్పంచ్ హట్కర్ కల్పన రూప్ సింగ్, సర్పంచులు భూక్య పాప పవన్ కుమార్, గుగులోతు తిరుపతి, బానోతు మంజుల యాకూబ్, ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, జన్నారపు శ్రీనివాస్, బిఆర్ నాయకులు సకినాల శ్రవణ్ కుమార్, నారోజు హరినాథ్, బత్తోజు ద్రోణాచారి, గ్రామ కమిటీ అధ్యక్షులు చీదర సంతోష్, మొర్రి రాజు యాదవ్, మహ్మద్ చోటేమియా, చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టిరెడ్డి మల్లారెడ్డి, కందుగుల సాంబయ్య, మంద కొమ్మాలు, జాక్ అధ్యక్షులు గోలో ్కండ రాజు, కానుగంటి సతీష్, కుక్కల సంపత్, అజయ్, బిఆర్ఎస్ నాయకులు వేముల బిక్షపతి, కార్య కర్తలు, వివిధ గ్రామాల ప్రజలు

# గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ములుగులో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలి**
**రోడ్లు, భవనాల కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్**

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఐక్యంగా కృషి చేసి ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల కార్పొరేషన్ చైర్మన్, ఏటూర్‌నాగారం , మంగో ఎట, కన్నాయిగూడెం మండలాల సమన్వయకర్తి మెట్టు శ్రీనివాస్ ఆదివారం పిలుపునిచ్చారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఏటూర్‌నాగారం, కన్నాయిగూడెం మండలాల విస్తృత స్థాయి సమావేశాన్ని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు (లక్ష్మణ్‌బాబు) ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ పంక్షన్ హాలులో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర రోడ్లు, భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, ములుగు జెడ్పి చైర్మన్,ఎమ్మెల్యే అభ్యర్ధి బడే నాగజ్యోతి హాజరై మాట్లాడుతూ పార్టీలో నాయకులు, కార్యకర్తలు బేధాభిప్రాయాలు లేకుండా సమన్వయంగా పని చేసి పార్టీని గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ 6 గ్యారెంటీ పథకాలు అని చెబుతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆ పథకాలను ఎలా అమలు చేస్తారని వారి మాటలు ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. దేశంలో వేరే రాష్ట్రాలలో ప్రస్తుత కాంగ్రెస్ పార్టీల నుండి ముఖ్యమంత్రులుగా కొనసాగుతున్న వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరహాలో ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఎందుకు అమలు చేయడంలేదని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని గెలిపించి అసెంబ్లీకి పంపించే బాధ్యత మనందరిపై ఉందన్నారు . ఇతర పార్టీల నాయకులు గెలిస్తే అభివృద్ధి కుంటు పడుతుందని ప్రస్తుత సంక్షేమ పథకాలు నిరుపయోగంగా మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, ఎంపీపీ అంతటి విజయనాగరాజు, ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, సీనియర్ నాయకులు తమ్మ మల్లారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా పాషా, వైస్ ఎంపిపి తుమ్మ సంజీవరెడ్డి, కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సబ్బుల సమ్మయ్య, ఎండి. వలిబాబా, వినయ్ కుమార్, సర్దార్ పాషా, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కూనూరు మహేష్ గౌడ్, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, ఎంపిటీసీలు కుమ్మరి స్వప్న చంద్రబాబు, కోట నర్సింహులు, మాదరి రామయ్య, జాడి భోజా రావు, మెరుగు వెంకటేశ్వర్లు, గండేపల్లి నర్సయ్య, తూరం పద్మ, ఈసం స్వరూప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

**దోమ తెరల పంపిణీ కార్యక్రమంలో సీఐ**




ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:
ఏటూర్‌నాగారం మండలంలోని కొమరంభీమ్ నగర్, రాయబంధం, చింతలపాడు, సంద్రగూడెంలకు చెందిన గొత్తి కోయ కుటుంబాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాదు వివేకానందపురం మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో 100 గొత్తి కోయ కుటుంబాలకు దోమ తెరలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా సీఐ రాజు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారి సేవలు అభినందనీయ మన్నారు. సామాజిక బాధ్యతగా ఏజెన్సీ గిరిజనులకు అండగా నిలిచిన లయన్స్‌క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లయన్స్ హైద రాబాదు వివేకానంద పురం డైరెక్టర్ పింగిలి నాగరాజు, వరంగల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరత్ బాబులు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలలో నివశిస్తున్న ఆదివాసీలు విష జ్వరాల భారిన పడుతున్న విషయాన్ని సీఐ రాజు తమ దృష్టికి తీసుకురావడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యమ్రంలో ఎస్ఐ కృష్ణ ప్రసాద్, లయన్ డా. వద్దిరాజు శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణాలో ఒక్క అవకాశం ఇవ్వండి

**మంగపేట సెప్టెంబర్24, ప్రభాతవార్త**
మంగపేట మండలంలో కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి ఆధ్వర యంలో ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ములుగు నియోజకవర్గ కోఆర్డినేటర్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు, మంగపేట మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడారు. హైద్రాబాద్‌లో కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడాలో జరిగిన భారీ బహిరంగ సభలో తెలంగాణా ప్రజలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణాలో అధికారంలోకి రావడమే తన ఆకాంక్ష అని సోనియాగాంధీ అన్నారని అ చ్చిన తెలంగాణా తల్లి సోనియా గాంధీ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావాలని అందులో బాగంగానే 6గ్యారెంటీ పథకాలను కాంగ్రేస్ పార్టీ ప్రకటించడం జరిగిందని వీటన్నింటిని నియోజక వర్గంలో ఈపథకాలను గడపగడపకూ తెలియజేయాలనే ఉదేథశంతో ఈయొక్క ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గోని 6గ్యారెంటీ స్కీములతో కూడిన అభయహస్తం తెలంగాణా రాష్టం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణా ప్రజల కోసం ప్రకటించిన 6గ్యాంటీ పథకాల్లో 1)మహాలక్ష్మి పథకం. మహిళలకు నెలకు 25వందల సహాయం, 5వందలకే గ్యాస్ సిలెండర్, ఆర్‌టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 2)రైతు భరోసా రైతులకు 1ఎకరానికి ఎటా పెట్టుబడి సహాయం క్రింద రూపాయలు 15వేలు, కౌలు రైతులకు రూపాయలు 12వేలు ఆర్ధిక సహాయం, వ్యవసాయ కూలీలకు ఆరి ్ధక సహాయం. 3)గృహజ్యోతి ప్రతీ కుటుంబానికి 200యూనీట్‌ల ఉచిత కరెంట్, 4)చేయూత నెలకు రూపాయలు 4వేల పెన్షన్, రూపాయలు 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం భీమా, 5)ఇందిరమ్మ ఇట్లు సొంత ఇల్లు నిర్మాణం కోసం 5లక్షల సహాయం, ఉధ్యమ కారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం. 6)యువ వికాసం విధ్యార్థులకు కోరారు. మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ జిల్లా చైర్మెన్ జగన్‌మోహనర్రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా కార్యదర్‌వలు మసిరెడ్డి వెంకటర్రెడ్డి, తూడి భగవాన్‌రెడ్డి, జిల్లా కోఆర్డి నేటర్ కర్రి నాగేంద్రబాబు, జిల్లా యూత ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్. హిదయతుల్లా, మహబూబ్‌ఖాన్, కాటబోయిన నర్సింహారావు, లక్కీ వెంకన్న, ఎంపెల్లి సమ ్మయ్య, అనిన గ్రామాల గ్రామ అధ్యఓఉలు, కార్యకర్తలు పాల్గోన్నారు.

జనగామ వార్త



# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలి

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :



మాదిగల మాదిగ ఉపకులాలు ఉసురుపోసుకుంటున్న బీజేపీ ప్రభుత్వాన్ని బొందపెట్టేవరకు నిద్రపోమని మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బీఎన్.రమేష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గాదెపాక నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి గణేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పటికీ మాదిగల చిరకాల వాంఛ అయినటువంటి ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకుండా బీజేపీ ప్రభుత్వం మాదిగ దాని ఉపకులాలను మోసం చేస్తూనే ఉందని విమర్శించారు. జూలై 8న వరంగల్ వచ్చిన ప్రధాని మోడీ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లుపెడతానని చెప్పి ఈనెల 18నుంచి 22వరకుజరిగిన పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లుపెట్టకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా దక్షిణాది రాష్ట్రాలలో ఉన్నటువంటి మాదిగ దాని ఉపకులాలు బీజేపీ పార్టీ చేస్తున్న మోసాలను పసిగట్టి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గోల శోభన్‌బాబు, ఇన్‌చార్జి తాటికాయల చిరంజీవి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటస్వామి, రాష్ట్ర మీడియా కన్వీనర్‌జేరిపోతుల విల్సన్, మినుముల సురేష్, బొంకూరి చందర్, టి.సంపత్, ఆర్.రాజు, గద్దల కుమార్, సులుగురి అనిల్, నాగరాజు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలలో మహా అన్నదానం

జనగామ టౌన్ , సెప్టెంబరు 24 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలో నెలకొల్పిన వినాయక మండపాలలో ఆదివారం బొజ్జగణపయ్యకు ధూప దీప నైవేద్యాల అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని వీవర్స్‌కాలనీలో గణేష్‌పూజ కార్యక్రమానికి బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా బాలాజీనగర్‌లో ఎల్లమ్మ గుడివద్ద ఉన్న వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమంను మోటె రేణుక శ్రీనివాస్ దంపతులు నిర్వహించగా వార్డు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో మోటె రేణుక శ్రీనివాస్ దంపతులను ఘనంగా సన్మానించారు.

## గుడాల భూమయ్య జ్ఞాపకార్థం విజేతలకు బహుమతుల ప్రధానం

జనగామ టౌన్ , సెప్టెంబరు 24 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలో గుడాల భూమయ్య జ్ఞాపకార్థం ఆదివారం కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన చెస్‌పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కుందురు వెంకట్‌రెడ్డి, పజ్జూరి గోపయ్య, పోకల జమున లింగయ్య, మహంకాళి హరిశ్చంద్రగుప్త తొమ్మిది మంది విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా 25మందికి విద్యార్థులకు కిట్‌లను, 8మందికి నిత్యావసర సరుకులను అందచేసినట్లు కార్యక్రమ నిర్వాహకులు కాసాల సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడాల శ్రీనివాస్, గుడాల శ్రీధర్, వేణు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

కొడకండ్ల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :



కారు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు అయిన సంఘటన మండలంలోని గిర్నితండా క్రాస్‌రోడ్డు వద్ద జనగామ–సూర్యాపేట రహదారిపై ఆదివారం ఉదయం జరిగింది. ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు చికెన్ సెంటర్ నడుపుకుంటు జీవనం సాగిస్తున్న ఎస్‌కెఅలీ(48) చికెన్‌సెంటర్‌లోకి రోడ్డుకు అటువైపున్న కోళ్ల బండినుంచి కోళ్లను తీసుకవస్తుండగా వేగంగా వెళ్లుతున్న కారు వెనుకనుంచి ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయాలు కాగా ఆంబులెన్స్‌లో జనగామ జిల్లా ఆస్పత్రికి తరిలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యకోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు షేక్ సయ్యద్ అలీ కుమారుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

## గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు

-సీఐ రాఘవేందర్

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :



గణపతి నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని సీఐ అల్లె రాఘవేందర్ తెలిపారు. ఆదివారం సీఐ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతుల నిమజ్జనం కొరకు స్థానిక పుట్టలమ్మ చెరువులో విగ్రహాలను వేసే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. డీజేలకు అనుమతులు లేవని, ఒకవేళ డీజేలను ఉపయోగిస్తే కేసులు ననమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గణపతి ప్రతిమను నిమజ్జనానికి తీసుకవచ్చి ఈత వచ్చిన వారే చెరువులోకి దిగాలని సూచించారు. నిమజ్జనం స్థలం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా గజ ఈతగాళ్లతోపాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ నాగరాజు,కానిస్టేబుల్ రవిప్రసాద్ పాల్గొన్నారు.

## ఆదర్శ యూత్ కమిటీ సభ్యులకు మైక్‌సెట్ బహుకరణ

దేవరుప్పుల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :

మండలకేంద్రానికి చెందిన ఆదర్శ యూత్ కమిటీ సభ్యులు గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద మైక్ సెట్ బహుకరించాలని బీఆర్ఎస్ మండల ముఖ్యనాయకులు ఏల సోమసుందర్‌ను కోరగా సానుకూలంగా స్పందించిన ఆయన మంత్రి దయాకర్‌రావు ఆదేశానుసారం హైదరాబాద్ నుంచి మైక్‌సెట్ సౌండ్‌బాక్స్‌లు తెప్పించి ఆదివారం ఆదర్శ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు బహుకరించారు. ఈసందర్భంగా యూత్ కమిటీ సభ్యులు ఏల సోమసుందన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు తీగల దయాకర్‌గౌడ్, యూత్ కమిటీ సభ్యులు నాతి శ్రీను, అంబాల యాకన్న, నడిదే రాజు, పలుసం వెంకటేశ్, కారుపోతుల వెంకటేశ్, ఆకుల సంతోష్, నాతిరాజు, బేతి ప్రశాంత్, నీరటి క్రాంతి, పండెనబోయిన మధు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు, అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ బలం

కొడకండ్ల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :



మండలంలోని గిర్నితండా, మైదంచెరువుతండా, రామేశ్వరం, రామవరం, హక్యతండా, జీబీతండా గ్రామపంచాయతీలలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మండల ఎన్నికల ఇన్‌చార్జి భానుకిరణ్ మాట్లాడుతూ మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, అందుకు ప్రతీ ఒక కార్యకరత సైనికుడివలే కృషి చేసి పార్టీని గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పార్టీని గెలిపిస్తాయని, కార్యకర్తలకు ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో ఎంపీపీ ధరావత్ జ్యోతి, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, మార్కెట్ చైర్మన్ పేరం రాము, మండల రైతు బంధు అధ్యక్షులు దికొండ వెంకటేశ్వర్‌రావు, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, సోమరాములు, సత్యనారాయణ, ప్రేమ్‌కుమార్, రమేష్, అమరేందర్‌రెడ్డి, ఆసిఫ్; మంగ్యానాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :



మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు పులిగిల్ల యాకయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని వారి నివాసంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భవంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారిలో నూకల యాదయ్య, కన్నబోయిన రవి, శీలారాజు, మోత్కుపల్లి రామచంద్రు, మోత్కుపల్లి రాములు, ఎడెల్లి ఐలయ్య ఉన్నారు.

# కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

### అన్ని వర్గాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని

### గణపతులకు ప్రత్యేక పూజలు



పోచమ్మమైదాన్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం సిఎం కేసిఆర్‌తోనే సాధ్యమని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ 27వ డివిజన్‌లో రూ.3 కోట్లతో నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు పోస్టాఫీసు జంక్షన్ వద్ద ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ నాయకత్వాన తెలంగాణ కనివిని ఎ రుగని రీతిలో అభివృద్ధి జరుగుతుందని, సిఎం కేసిఆర్, మంత్రి కెటిఆర్‌కు వరంగల్ తూర్పు నియోజకవర్గంపై ఎనలేని ప్రేమ ఉందని, అందుకు ఎపుడు అభివృద్ధికి నిధులు అడిగినా వెంటనే కేటాయించడం అందుకు నిదర్శనమని అన్నారు. వారి ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచు తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిఆర్‌సి మెంబర్ చింతాకుల సునీల్ బిఆర్ఎస్ డివిజన్ అద్యక్షులు పొలేపాక యాకూబ్, డివిజన్ ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**గణపతులకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొన్ని సంవత్సరాలుగా వరంగ్ పిన్నవారి వీధిలో కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ యూనిట్ వారు ప్రతి సంవత్సరం వినూత్నంగా గణనాధుని వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూనిట్ వారి ఆధ్వర్యంలో కొలువు దీరిన గణనాధున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే నరేందర్, వాణి దంపతులు అక్కడే భారీ సెట్టింగ్‌లతో ఏర్పాటు చేసిన రామమందిరం, కేదరినాథ్ ఆలయం, తెలంగాణ సచివాలయం, ఇస్రో రాకెట్, విక్రమ్ ల్యాండర్, వివిధ రకాల సింహాసానాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా వాటన్నింటిని ఎమ్మెల్యే దంపతులు తిలకించి స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వరంగల్ కాశిబుగ్గలో ఏర్పాటు చేసిన గణనాధుని విగ్రహం వద్ద ఎమ్మెల్యే నరేందర్ కాశిబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, పల్లం పద్మ రవి, ఆకుతోట తేజశ్విని శిరిష్, ఓని భాస్కర్, పూర్ణాన్, జెడ్ఆర్సిసి మెంబర్ చింతాకుల సునీల్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహార్, కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, మాజీ కార్పొరేటరన బయ్యస్వామి, వర్తక సంఘం అధ్యక్షులు గుండేటి కృష్ణమూర్తి, బాంబుల కుమార్, ఓరుగంటి కొమురయ్య, నాగరాజు, శ్రీరాములు, గోనే జగదీశ్వర్, వర్తక సంఘం కమిటీ పెద్దలు, లక్ష్మి గణపతి వరపతి సంఘం సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పార్టీలకు అతీతంగా గృహలక్ష్మి నిర్మాణం

### పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



సంగెం,ప్రభాతవార్త

పార్టీలకు అతీతంగా గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్లు ఇస్తున్నామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు.సంగెం మండల పరిధిలోని ఆశాలపల్లి గ్రామ క్రాస్ రోడ్డు వద్ద గల కూచన గార్డెన్‌లో సంగెం ఎంపీపీ కందకట్ల కళావతి అధ్యక్షతన నిర్వహించిన గృహలక్ష్మి ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి కార్యక్రమ సమావేశానికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా మండలంలోని మంజూరైన 612మంది లబ్దిదారులకు గృహలక్ష్మి ఇళ్ల పత్రాలను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడలేని అద్బుతామైన పథకాలను ప్రవేశ ఒక వైపు సంక్షేమ పథకాలు,మరో వైపు అభివృద్ది పనులను అమలు చేస్తూ తెలంగాణను దేశానికే మార్గదర్శకంగా తీసుకొచ్చిన మహానీయుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు.ప్రజా సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవన మనుగడలో వెలుగులు కన్పిస్తున్నాయని కితబు ఇచ్చారు.గత ఉమ్మడి రాష్ట్ర పాలనలో ప్రజా అభివృద్ది పక్కన పెట్టి దోచుకోవడానికే సమయం సరిపోలేదని నేడు మళ్లీ గ్రామాల్లో వచ్చి మాయమాటలు చెప్తూ మోసపూరిత హామీలు ఇస్తూన్నారని అలాంటి వాగ్దానాలు ఇచ్చే వ్యక్తులను నమ్మవద్దని వారు వస్తే నీ కచ్చితంగా నిలదీసి తరమికొట్టాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గ ప్రజలు మూడో సారిగా నన్ను ఎన్నుకొని మీకు సేవ చేయడానికి అధిక మెజార్టీతో గెలిపించాలని మహిళాలను కోరారు. కార్యక్రమంలో డిఆర్‌డివో పిడి మట్టపల్లి సంపత్‌రావు, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, మండల రైతు కన్వీనర్‌కందకట్ల నరహరి, తహశీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పునుగురు సాగర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల అధ్యక్షుడు జి.బాబు, స్తానిక సర్పంచ్ కిశోర్‌యాదవ్, జిల్లా ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి రంగరాజు నర్సింహస్వామి, మాజీ ఎంపీపీలు, సిహెచ్ వీరాచారి, డి.మల్లయ్య,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## లక్ష్మి మెగా టౌన్‌షిప్‌లో మహాఅన్నదానం

### పాల్గొన్న సిఐలు, ఎస్ఐలు, కమిటీ పెద్దలు

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

వరంగల్ మహానగరం దేశాయిపేటలోని లక్ష్మి మెగా టౌన్‌షిప్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలను లక్ష్మి మెగా టౌన్‌షిప్ ఓనర్సు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిరా అనిల్ కుమార్, తొగటి ప్రభాకర్ కన్వీనర్‌లుగా నియమించి నిత్యఅన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్నారు. అనేకమంది కళాకారులు ఈ గణపతి నవరాత్రి ఉత్సవ వేదికపై తమ కళా ప్రదర్శనలు ఇస్తూ ఆహూతులను ఆకట్టుకుంటున్నారు. అనేక మంది దాతల సహకారంతో ప్రతి రోజు సాయంత్రం అల్పాహారం ప్రసాద వితరణ, మహా అన్నదాన ప్రసాద వితరణ చేస్తూ కళా సాంస్కృతిక ప్రదర్శనలు విజయవంతం చేస్తున్నారు. ఈ గణపతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కాజీపేట ట్రాఫిక్ ఎస్, రావెళ్ల రామారావు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా 12వ డివిజన్ కార్పొరేటర్ కావేటి కవిత, స్థానిక ఇంతేజార్ గంజ్ ఇన్స్‌పెక్టర్ ముస్క శ్రీనివాస్, ట్రాఫిక్ సర్కిల్ ఇన్సెపెక్టర్ వెంకన్న, సబ్‌ఇన్స్‌పెక్టర్ రణధీర్, సబ్ ఇన్స్‌పెక్టర్ రవి, ఆర్ఎస్ఐలు పూర్ణ, చంద్రారెడ్డి, రమేష్, నాగరాజు విచ్చేసి మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంత గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు ప్రెసిడెంట్ నెలకుర్తి కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొడకండ్ల రామచంద్ర మూర్తి, కోశాధికారి బంక సుదర్శన్, గౌరవాధ్యక్షులు గజ్జరవి, కన్వీనర్ సిర అనిల్ కుమార్, కోకన్వీనర్ తోగిటి ప్రభాకర్, ఆడిటర్ మామిడి రమేష్, ప్రోగ్రామ్ ఆర్గనైజర్సు దుగ్యాల శ్రీనివాసరావు, లడే సురేష్, ధారా ప్రకాశరావు, కొనిశెట్టి రాము, కల్చరల్ ఆర్గనైజర్సు రావెళ్ల రామారావు, పింగలి సదానందం, బజ్జూరి మహేంద్రనాథ్, బాబురావు, వేముల వెంకటేశ్వర్లు, బేతనబట్ట శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.



## బల్దియా కమిషనర్ షేక్ రిజ్వానా బాషా

పోచమ్మమైదాన్, సెప్టెంబర్24, ప్రభాత వార్త



వరంగల్ జిడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలనపరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్టు కమిషనర్ రిజ్వానా పాషా ఓ ప్రకటనలో తెలిపారు. ఈవిషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జిడబ్ల్యు ఎంసి కార్యాలయానికి రాకూడదని ఆయన తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ మండల నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గద్దల నవీన్

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:



యూత్ కాంగ్రెస్ మండల నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గద్దల నవీన్ నియామక పత్రాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భానోత్ రవిచందర్ అందించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో నాకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించిన ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్యెల్యే సీతక్కకి, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌కి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భానోతు రవిచందర్‌కి అలాగే సహాకరించిన మండల మరియు జిల్లా సీనియర్ నాయకులకు అలాగే జిల్లా, మండల యువజన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు, అలాగే నేను పార్టీకి అంకిత భావంతో యువజన కాంగ్రెస్ బలోపేతానికి వచ్చే ఎన్నికలలో ములుగు ఎమ్మెల్యే సీతక్కని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవులపల్లి విజయ్ కుమార్, జిల్లా మహిళా నాయకురాలు కట్కూరి రాధిక, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గౌస్, ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, యూత్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధు, మండల ఉపాధ్యక్షులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో, స్పెషల్ శానిటేషన్ పనులు

గోవిందరావుపేటచ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గోవిందరావుపేట గ్రామపంచాయితీలో ప్రజల సహకారంతో శ్రమదానం మరియు స్పెషల్ శానిటేషన్ పనులు నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఎంపీ ఓ సాజిదా బెగం తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలలో సర్పంచులు కార్యదర్శులు గ్రామ ప్రజలు వార్డు సభ్యులు అందరూ సంయుక్తంగా ఒకరికొకరు పరస్పర సహకారంతో శ్రమదాన కార్యక్రమాలను నిర్వహిస్తూ స్పెషల్ శానిటేషన్ వర్క్శ కొనసాగుతున్నాయి అనారు.

# పోరు తెలంగాణకు ఆ గొంతుకే ఆయుధం

## పీడిత, తాడిత, అణగారిన వర్గాలకు గద్దర్ ఆట, పాట ఒక భరోసా

## స్మారక స్ఫూర్తి సదస్సులో వక్తలు

## గద్దర్, జహీర్ అలీఖాన్ సాంస్కృతిక నివాళ్లర్పించిన కవులు, కళాకారులు





కొత్తగూడెం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

బతికున్నంత కాలం తన పాట, ఆటను ఆయుధంగా మలిచి సమాజంలోని పీడిత, తాడిత, అణగారిన వర్గాలకు అందించి పోరాడే తత్వాన్ని నేర్పిన గద్దర్ ప్రజల మనుసులో చిర స్థాయిలో నిలిచిపోయాడని, ప్రజాస్వామ్య విలువల ప్రతిష్టాపన లక్ష్యంగా తన తుదిశ్వాస వరకు పోరాడిన జహీర్ అలీఖాన్ అమరుడని వీరి మరణం తెలంగాణలోని ప్రతి మానవ హృదయాన్ని తీవ్రంగా కలిచి వేసిందని వక్తలు అన్నారు.

గద్దర్ అమరత్వం, జహీర్ లౌకికత్వంపై నరపజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన స్మారక స్ఫూర్తి సదస్సులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ప్రొపెసర్ కోదండరామ్, సిపిఎం రాష్ట్ర నాయకులు రాములు, కాంగ్రెస్ నాయకులు సాదినేని వెంకటేశ్వరావు, అవునూరు మధు, సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య, రచయిత జయరాజ్, సీనియర్ జర్నలిస్టు తెలంగాణ విఠల్, గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెలు హాజరై ప్రసంగించారు. పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక గద్దర్ ముందుకు నడిచారని, నాటి నైజాం పోరాటం నుంచి తెలంగాణ పోరాటం వరకు దొరగడీల పాలన పోవాలని, ప్రజల మాటలనే పాటలుగా అల్లి ప్రజలను చైతన్యం చేశారని, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ తాను ఉన్నా అంటూ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారని అన్నారు. జన చైతన్యం కోసం తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పోరాటం చేసిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ అని అన్నారు. గొంగడి, గజ్జలు, ఎర్ర తువ్వాలు, చేతికర్రతో కనిపించే గద్దర్ సాంస్కృతిక విప్లవానికి ఐకాన్‌గా నిలిచాడని అన్నారు. ఏ మతమైనా ప్రజాస్వామ్య రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించకూడదని, రాజ్యాంగ స్ఫూర్తితో లౌకిక విధానాన్ని కొనసాగించాలని కోరుకున్న సియాసిత్ ఉర్దూ పత్రిక మేనేజింగ్ ఎడిటర్, విద్యావేత్త జహీర్ అలీఖాన్ మరణం బాధాకరమన్నారు. గద్దర్ అంతిమయాత్రలో పాల్గొంటూ ప్రాణాలొదలడం వారి మధ్య ఉన్న బంధాన్ని స్పష్టం చేస్తోందన్నారు. మతాన్ని, రాజకీయాలకు అంట గంటి లబ్ధి పొందే హిందూ, ముస్లిం, మతోన్మాదాన్ని వ్యతిరేకించిన లౌకిక, ప్రజాస్వామ్యవాది జహీర్ అలీ ఖాన్ అని అన్నారు యస్‌పాల్, బల్లేపల్లి మోహన్, మిట్టపల్లి సురేందర్ బృందాలు సాంస్కృతిక నివాళ్లర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా, నిర్వాహక కమిటీ కన్వీనర్ జె.బి.శౌరి, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కార్మిక సంఘాల నాయకులు గొల్లపల్లి దయానంద్, ఎన్ రాష్ట్ర నపపాయకులు ముద్ద భిక్షం, ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు కూసపాటి శ్రీనివాస్, బందెల నర్సయ్య, డాక్టర్ రమేష్ బాబు, మరపాక రమేష్, ఎస్సీ, ఎస్టీ నాయకులు కాల్వ దేవదాస్, టివిపిఎస్ నాయకులు జి.సతీష్, జర్నలిస్టు సంఘాల నాయకులు కల్లోజి శ్రీనివాస్, ఇమంది ఉదయ్ కుమార్, సుగుణారావు, సలిగంటి శ్రీనివాస్, కె.రత్నకుమారి, మైనార్టీ మహిళా నాయకురాలు పర్వీన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు లేనిదే మానవ మనుగడ లేదు

### దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కార్యాలయం ప్రారంభంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మహిళలు ఆదిపరాశక్తులని, మహిళలు లేనిదే మానవుడికి మనుగడ లేదని కొత్తగూడెం ఎమ్మె ల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కార్యాల యాన్ని ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, కౌన్సిలర్లు రు క్మందర్ బండారి, అంబుల వేణు, కోలాపురి ధర్మ రాజు, బిఆర్‌ఎస్ నాయకులు ఎం.రజాక్, మధు సూదన్‌రావు, జానీ, రజిని కాంత్, కాళీ, నాగేం దర్, గడ్డం వెంకటేశ్వర్లు, నరసింహారావు, మల్లె ల ఉషారాణి, మునిలా, కర్రి అపర్ణ, దిశ కమిటీ నిర్వాహకురాలు వాసర్ల నాగమణి, రాష్ట్ర కార్య దర్శి సీతాకుమారి, జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ, దిశ జిల్లా కమిటీ సభ్యులు స్థానిక బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఘ్నాలను తొలగించే దేవుడు విఘ్నేశ్వరుడు

### -డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ

భద్రాచలం ప్రభాతవార్త:



ఏ పూజ తలపెట్టిన మొట్టమొదటిగా పూజించేది విఘ్నేశ్వరునని తొలి పూజలు అందుకునే వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడు అని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. ఆదివారం ఐటీడీఏ కార్యాలయంలోని ఉద్యోగులు నివాసం ఉంటున్న సముదాయంలో విజయ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం భక్తమండలి సమక్షంలో నిర్వహించారు. అందరూ భక్తి భావంతో కలిసి మెలిసి ఉండే విధంగా కుల మతాలకు తావు లేకుండా ఉండడం కోసమే ఈ పండుగలు జరుపుకుంటామని, ఈ కార్యక్రమానికి సహాయ సహకరాలు అందించచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె అన్నారు. ముఖ్యంగా ఐటీడీఏ కార్యాలయంలో పని చేస్తున్న అధికారులు సిబ్బంది అందరూ ఐకమత్యంతో ఉండడం వలన ఇటువంటి కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని, మహిళ ఉద్యోగులను మాత్రం తప్పనిసరిగా అభినందించాల్సి ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఎంజిసిసి విజయ్‌కుమార్, ఎస్ఓ సురేష్ బాబు, జేడీఎం హరికృష్ణ, ఈఈ ట్రైబల్ పర్యవేక్షకులు రామ్‌కుమార్, ప్రమీల భాయ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామ్మ సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి ఈ.వీ.వేణుగోపాల్, హై కోర్టు జనరల్ అడ్వకేట్ బీ.ఎస్.ప్రసాద్, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ మెంబర్ ఎస్.రామిరెడ్డిలు దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన సిబ్బంది దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా దేవస్థానంలోని అంతరాలయం చుట్టూ ప్రదరక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్యాన్ని వివరించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.



## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# పినపాక ఏజెన్సీలో అభివృద్ధి శూన్యం



### -అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

### - మణుగూరు మున్సిపాలిటీలో గ్యారంటీ పథకాల ప్రచారం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్24 :

పినపాక ఏజెన్సీలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ చేసిన అభివృద్ధి శూన్యమని, పేదోడి కల నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మున్సిపాలిటీలో కమలాపురం, చిన్న రాయిగూడెం, రాయిగూడెం కాలనీ తదితర ప్రాంతాల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా తొలుత ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి హైదరాబాద్, వరంగల్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, 6 గ్యారంటీ కార్డు పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని, అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. ప్రతిపల్లెలో కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలపై ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో 6గ్యారంటీ పథకాల కరపత్రాన్ని కాంగ్రెస్ గ్యారంటీ కార్డును ఆవిష్కరించి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ కేవీరావు, పుచ్చకాయల శంకర్, వెంకట్రావుగౌడ్, తరుణ్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, జీవరత్నం, కురం రవి, మాదాడి రాజేష్, పాతూరి వెంకన్న, మధు, బల్లెం సురేష్, జగన్, కుంజా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్‌కేంద్రంలోని మా గార్డెన్ వద్ద శ్రీ లక్ష్మీగణపతి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహా అన్నదాత గన్ను సునీత శ్రీనివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాదాపు 1500మంది భక్తులు అన్నదానంలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బెలిదె వెంకన్న, తోటరమ, వల్లాల నిర్మల, పెసరు కృష్ణవేణి, కుసుమ సంధ్య, పొన్నాల లీల, మామిడి కోమలత, యంజాల పుష్ప, పెండ్యాల రాజమ్మ, నిరోష, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మంత్రి

దేవరుప్పుల, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :



దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారిలో నెలకొల్పిన గణేష్ మండపంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మహా అన్నదానకార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆది దేవుడు వినాయకుడి అనుగ్రహం అందరికి ఉండాలని కోరారు. అన్నదాన కార్యక్రమంలో మంత్రి వడ్డించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, మండల పార్టీ కార్యదర్శి చింత రవి, మల్లేశ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామం పరిశుభ్రంగా ఉండాలి

బచ్చన్నపేట, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :

ప్రతీ గ్రామం పరిశుభ్రంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛతాసేవా కార్యక్రమం అమలు చేస్తుందని ఎంపీడీవో రఘురామకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటిరోజు ప్రముఖ చారిత్రాత్మక ప్రదేశాలు,ఆలయాలలోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈసందర్భంగా చెత్తా చెదారం తొలగించారు. గ్రామస్థాయి అధికారులు, మహిళలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ, వీవోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కారోబార్లు, సిబ్బంది పాల్గొని ఆలయాల్లోపెరిగిన పిచ్చి మొక్కలు తొలగించారు. నేటినుంచి అక్టోబరు 2వరకు గ్రామాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు, మహిళలు, సిబ్బంది విధిగా పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు.



## సీఎంఆర్ఎఫ్ సహాయక నిధి చెక్కుల పంపిణీ

దేవరుప్పుల, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :



మండలంలోని కామారెడినడ గూడెంలో మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు రూ.60వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుడు ముక్కెర మల్లేశ్‌కు గ్రామసర్పంచ్ అంజమ్మ యాదవరెడ్డి, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, ఉపసర్పంచ్ మరాఠి క్రిష్ణ అందచేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నుంచి ప్రమాదానికి గురైన వ్యక్తులకు సహాయం అందించడమే లక్ష్యంగా కిష్టమైన వ్యాధులతో బాధపడుతున్న నిరుపేదలకు ఆరోగ్యం పాలిట సంజీవనిలా సీఎం సహాయ నిధి పథకం ఉపయోగపడుతుందని, మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, నిరుపేదలైన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు మొలుగూరి రమేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరియాదవ్, నాయకులు దుద్దుల సత్తయ్య, పంపుల భాస్కర్, షబ్బీర్, పరుశరాములు, సోమయ్య, కొండయ్య, హరీష్, సోమేశ్వర్, మహేందర్, ఉపేందర్, యాకన్న పాల్గొన్నారు.

## రేగులతండా కాంగ్రెస్‌పార్టీ నూతన కమిటీ ఎన్నిక

కొడకండ్ల, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :

మండలంలోని రేగులతండా గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్‌సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా సురేష్‌నాయక్ మాట్లాడుతూ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమండ్లఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కమిటీని నియమించడం జరిగిందన్నారు. నూతన గ్రామ పార్టీ అధ్యక్షులుగా గుగులోతు భిక్షపతి, ఉపాధ్యక్షులుగా భూక్య మురళి, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు జయరాము నాయక్, కోశాధికారిగా గుగులోతు సోమన్న నాయక్, సహాయ కార్యదర్శిగా గుగులోతు భీమానాయక్, గుగులోతు రెడ్డి, కిసాన్‌సెల్ అధ్యక్షులు గుగులోతు వెంకన్న నాయక్, గ్రామ మహిళ అధ్యక్షురాలు గుగులోతు మంగ గ్రామ ఎస్టీసెల్ అధ్యక్షులు గుగులోతు మోహన్‌నాయక్, గ్రామ యూత్ అధ్యక్షులుగా గుగులోతు వేణునాయక్, యూత్ ప్రధాన కార్యదర్శిగా భూక్య తిరుపతినాయక్‌ను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో నూనెతల సోమనర్సయ్య, ప్రసాద్‌రెడ్డి, ధరావత్ రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఇంటింటికి ప్రచారం

రఘునాథపల్లి, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :



త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, దాని అనుబంధ గ్రంథాలను మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించినట్లు భువనగిరి, జనగామ, చేర్యాల కమిటీల అధ్యక్షులు దేవేందర్, శ్రీనాథ్ శ్రేష్ఠ, పంచాక్షరీ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేశంలో భగవద్గీత చదవని, వినని మనిషి గానీ భగవద్గీత లేని ఇల్లుకాని ఉండకూడదని దృఢ సంకల్పంతో హిందూ జ్ఞాన ధర్మ ప్రచారం నిర్వహించడం జరిగిందని, భగవద్గీత జ్ఞానం తెలుసుకోవడం వల్ల జ్ఞానాచరణ సాధ్యమవుతుందని, దాని ద్వారా యోగమాచరించి కర్మలను కాల్చుకొని మనిషి మోక్షం పొందే అవకాశం ఉందని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు తెలియచేశారని తెలిపారు. కమిటీ సభ్యులు దేవేంద్ర, పంచాక్షరీ, లావణ్య, ధనలక్ష్మీ, రాణి, శంకర్, లక్ష్మీనారాయణ, సాయిరాజ్, అశోక్, ఉపేందర్, లింగస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## గణేష్ మండపాల వద్ద మహా అన్నదానం

పాలకుర్తి, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :

గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి, ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు హాజరై ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండి పాడిపంటలు బాగాపండాలని ఆ గణేషుని కృపతో ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఉండాలని విఘ్నేశ్వరుని వేడుకున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో గణపతి మండపాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

-బచ్చన్నపేటలో..: మండలంలోని ఆయా గ్రామాల్లో కొలువుదీరిన గణేష్ మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలీంపూర్ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో, కొన్నెలో రెడ్డి సంక్షేమ సంఘం, బచ్చన్నపేట రెడ్డిస్ట్రీట్ యూత్, కొడ్వటూరు గణేష్ యూత్ అసోసియేషన్, మసీదు వాడలో ఘనంగా అన్నదానకార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పారుపల్లి శ్రీకాంత్, బోడ శ్రీనివాస్, భాస్కర్, పాండు, సత్యనారాయణ, యాదిరెడ్డి, రాకేష్‌రెడ్డి, ప్రభాకర్, భాను, పడిగెల కరుణాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సిద్ధారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

కొడకండ్ల, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :



మండలంలోని రంగాపురం గ్రామంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ధరావత్‌సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీనుంచి కాంగ్రెస్‌పార్టీలో పలువురు చేరారు. పార్టీలో చేరిన వారిలో రంగాపురం మాజీ సర్పంచ్ వల్లూరి సోమయ్య, వల్లపుఐలయ్య, నలమాస సోమయ్య, సురుగు భిక్షం, సోమయ్య శీలం ఉప్పలయ్య ఉన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌పార్టీ విధివిధానాలు నచ్చక కాంగ్రెస్‌పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెమంతల సోమనర్సయ్య, యూత్ అధ్యక్షులు రాజేష్‌నాయక్, మండల ఉపాధ్యక్షులు బొమ్మెర బోయిన మహేందర్, యాకన్న, వంశీకృష్ణ, ధర్మవరం భిక్షపతి, మురారిశెట్టి అంజయ్య, సోమవారపు ఐలయ్య, శివ, జలగం సోమయ్య, రామ్‌నాయక్, మనోహర్ పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో మహా అన్నదానం

కొడకండ్ల, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :

మండలకేంద్రంలో గణేష్ నవరాత్రుల ఉత్సవంలో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాలు జుబ్లీహాల్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము-శారద, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న భగత్‌సింగ్, గణేష్ యూత్‌ల వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీబీ వైస్ చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, మండల ఎన్నికల ఇన్‌చార్జి భానుకిరణ్ పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి రవీంద్రనాయక్, మండల రైతు బంధు అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి.!

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



*కృష్ణకాలనీ (భూపాలపల్లి), సెప్టెంబరు 24, ప్రభాతవార్త:*
సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి, నేరేడుపల్లి, వజినేపల్లి గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత నూతన గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేసి గ్రామాల్లో అన్ని విధాల మౌళిక వసతులను కల్పిస్తుందన్నారు. గతంలో గ్రామాల పరిస్థితి రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామాల అభివృద్ధిని ప్రజలు గమనించాలని సూచించారు. ప్రత్యేక గ్రామ పంచాయితీలకు నిధులు, విధులు కల్పించామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం జరిగే ప్రక్రియ అని, ప్రజల భాగస్వామ్యంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. గతంలో కరెంట్‌కు తీవ్రమైన సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందని, దీంతో సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ప్రత్యేక సబ్‌స్టేషన్ మంజూరు చేయించడం జరిగిందని స్పష్టంచేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు రానున్న రోజుల్లో తన స్వంత ఖర్చులతో మండలానికి 300 చొప్పున కుట్టు మిషన్‌లు అందిస్తానని, జీఎంఆర్‌ఎం ట్రస్టు ద్వారా గ్రామీణ ప్రాంత యువతీ, యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణతో పాటు లైసెన్స్‌లు కూడా అందజేస్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు సహాయ సహకారాలు అందించాలని, మంచి మనస్సుతో కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ-రఘుపతిరావు, ఎంపీపీ మండల లావణ్య-విద్యాసాగర్‌రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి 108 రకాల నైవేద్యాల సమర్పణ

**- కన్యకాపరమేశ్వరి ఆలయంలో వైభవంగా పూజలు**

**- అధికసంఖ్యలో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు**

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:*



నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథులు భక్తుల నుంచి విశిష్ట పూజలందుకుంటున్నారు. ఆదివారం 7వ రోజులో భాగంగా జిల్లా కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి వద్ద పూజా కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. స్వామివారికి ప్రతీకరమైన 108 రకాల నైవేద్యాలను తయారు చేసి గణనాథుడికి సమర్పించారు. ఆర్యవైశ్య గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడితో పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు చేశారు. అలాగే, నవరాత్రి ఉత్సవాల ఆరంభం నుంచి ఈ ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా చేస్తుండగా.. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శిరువ అనిల్, పాలవరపు సత్యనారాయణ, లెంకలపల్లి రమేష్, రేగూరి సురేష్, నూకల శ్రీనివాస్, వడకంటి పురుషోత్తం, దొడ్డ రాజు, పల్లెర్ల రవికుమార్, పాత వీరయ్య, దివ్వెల రాజేష్, మామిడిశెట్టి రాజ్‌కుమార్‌తోపాటు అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## టెంట్ హౌజ్ పట్టణ కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:*



భూపాలపల్లి టెంట్ హౌజ్ పట్టణ కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా పల్లెర్ల రవికుమార్, గౌరవ అధ్యక్షులుగా కూతురు రమేష్, ఉపాధ్యక్షులుగా ఖలీల్‌పాషా, అనిల్‌కుమార్, కోశాధికారిగా దొంగల కుమార్, లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వేముల దేవేందర్, సోషల్ మీడియా ఇన్‌చార్జీగా బౌతు శేఖర్, సభ్యులుగా చల్లూరి మహేష్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో పట్టణంలోని టెంట్ హౌజ్ యజమానులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు అథ్లెటిక్స్ పోటీలు

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్24, ప్రభాతవార్త*
భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించటం జరుగుతుందని అధికార ప్రతినిధి అబ్బీర తుకారాం తెలిపారు. బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సింగరేణి ఉద్యోగులకు అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రోబాల్, క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ పోటీల కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి గుండు రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ ఎస్ శ్రీనివాసరెడ్డి, కెప్టెన్ బానోత్ రమేష్ పాల్గొన్నారు.



## వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

*భూపాలపల్లి, సెప్టెంబర్24, ప్రభాతవార్త*



గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని పలు కాలనీలలో ఉత్సవాలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించుకుంటున్నారు. పలు కాలనీలలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించగా పలు మండపాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతున్నది. పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం 137 వంటకాలతో పూజలు నిర్వహించారు. మంజూర్‌నగర్‌లోని ఎంసీ క్వార్టర్స్ లో శ్రీ విజయ గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మహిళలు 108 మంగళహారతులతో పూజలు చేపట్టారు. శ్రీ విజయగణపతి స్వామి వారి అనుగ్రహ ఆశీస్సులు భక్తులందరికి ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు సుఖసంతోషాలు కలిగి ఉండాలని భగవంతుని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు బత్తుల వెంకటేష్, విగ్రహ దాత ఎస్ రవీందర్, సాంబయ్య, పురుషోత్తం, తిరుపతిరెడ్డి, వాసు, లచ్చయ్య, శ్రీనివాస్, శంకర్, సుదర్శన్, రామక్రిష్ణ, బుద్ధప్రసాద్, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## లాభాల కోసం కార్మికులపై శ్రమదోపిడి

*భూపాలపల్లి, సెప్టెంబర్24, ప్రభాతవార్త*
లాభాల కోసం కార్మికులపై పెట్టుబడిదారులు శ్రమదోపిడికి పాల్పడుతున్నారని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య అన్నారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచంలో ప్రైవేట్ పెట్టుబడిదారుడు తన సంస్థల్లో అధిక లాభాలను ఆర్జించటం కోసం కార్మికులపై పనిభారం పెంచటంతో పాటు శ్రమదోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. హక్కులను కాలరాస్తూ అణిచివేతలను పెంచుతూ అత్యాధునికమైన టెక్నాలజీ యంత్రాలను ఉపయోగిస్తూ కోట్లాది రూపాయలను పొందుతున్నాడని ఆరోపించారు. పెట్టుబడిదారులు లాభపడటం అంటే కార్మిక వర్గాన్ని ప్రజలను ప్రకృతి సంపదను పలు రకాలుగా కొల్లగొట్టడం జరుగుతుందన్నారు. తెలంగాణ వచ్చి ఏళ్లు గడుస్తున్నా పేదల బతుకులు, కాంట్రాక్ట్ కార్మికుల వేతలు తీరలేదన్నారు. సింగరేణి ప్రాంతంలో సంఘటిత, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరిని ఏకం చేసి హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు.

## లాభాల వాటాను తక్షణమే అందజేయాలి

**-ఐఎన్‌టియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య**

*భూపాలపల్లి, సెప్టెంబర్24, ప్రభాతవార్త:*
సింగరేణి కార్మికులకు లాభాల వాటాను తక్షణమే అందజేయాలని భూపాలపల్లి ఐఎన్‌టియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలోఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరుమాసాలు గడుస్తున్నప్పటికి సింగరేణి యాజమాన్యం లాభాల వాటా విషయంలో ప్రకటన చేయక పోవటం పట్ల సింగరేణి కార్మిక కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయన్నారు. ప్రతి ఏటా మాదిరిగా లాభాల వాటాను ప్రకటించటంతో పాటు తక్షణమే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సారి 35 శాతం అందజేయాలన్నారు. అదే విధంగా దీపావళీ బోనస్‌ను ప్రతి కార్మికునికి లక్ష చొప్పున అందజేయాలని కోలిండియా యాజమాన్యంను డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా దీపావళీ బోనస్, లాభాల వాటా, దసరా అడ్వాన్స్‌లను పెంచి అందజేయాలని లేని పక్షంలో ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. సింగరేణిలో పెరుగుతున్న ప్రవేటీకరణ మూలంగా శాశ్వత కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టి కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికి సింగరేణి యాజమాన్యం అమలు చేయటం లేదని ఆరోపించారు. కేసీఆర్ ఎన్నికల సమయంలో నూతన బొగ్గు గనులను చేపట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయటం లేదని ఆరోపించారు. సింగరేణి పరిశ్రమలో స్థానికులకు 95 శాతం ఉద్యోగ అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు రఘుపతిరెడ్డి, సదయ్య, రాములు, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పాషా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాడు : సాదినేని

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

నిరంతరం ప్రజలకోసం తన జీతాన్నే త్యాగం చేసిన అమరుడు ముక్తార్‌పాష విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా ఉంటాడని సిపిఐ యంఎల్ న్యూడెమోక్రసీ కేంద్రకమిటి సభ్యులు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఈనెల 24నుండి 30వతేదీవరకు ఎన్‌డి కేంద్రకమిటీ సభ్యులు ఐఎఫ్‌టియు జాతీయ ప్రధానకార్యదర్శి అమరుడు ముక్తార్ పాషా 3వ వర్ధంతి జరపాలని అ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా అదివారం బయ్యారం మండలంలోని అల్లిగూడెంలో జరిగిన సంస్మరణ సభలో ఎస్‌వి మాట్లాడుతూ పాష/ఈవితం కార్మిక కర్షక పోరాటాలతోమమేకమైందని అన్నారు. పీడిత తాడిత ప్రజల కోసం గోదావరిలోయ ప్రాంతంలోగొప్ప ప్రతిఘటనా పోరాటాలు సాగినవని 11లక్షల ఎకరాల పారెస్ట్ భూములను ప్రజలు ఈపోరాటాల ద్వారా సాధించుకున్నారని, భూమిభుక్తి విముక్తి ధ్యేయంగా సాగిన ఈ ప్రతిఘటనా పోరాటంలో ఎందరో వీరులు రక్త తర్పణం చేశారని వారి అశయాల బాటలోనే పాష



పయనించాడని అన్నారు. విద్యార్ధి దశ నుండే విప్లవరాజకీయాల అచరణలో రాటు దేలాడని తునికాకు కూలీల, పెంకుకార్మికుల ,హమాలీ కార్మికుల, సింగరేణి కార్మికుల హక్కులకోసం ఎన్నో పోరాటాలు ఎన్నోచిత్రహింసలు జైలు జీవితం అనుభవించిన చరిత్ర పాషదని అన్నారు. అదివాసీ ,దళిత ,వెనకబడిన వర్గాలకోసం నిరంతరం రాజీలేని పోరాటాలు చేశాడని, పాషా మరణం ఈ ప్రాంత విప్లవోద్యమానికి, ప్రజానికానికి తీరని లోటని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో పాసిస్టు నియంతపాలన సాగుతందని వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు. ఐక్య ప్రతిఘటనా పోరాటాలద్వారానే ప్రజలు తాము సాదించుకున్న హక్కులను రక్షించుకో గలుగుతారని అన్నారు. పాష చూపిన బాటలో పురోగమించడం ద్వారానే దేశంలోని పీడిత ప్రజల విముక్తి సాధ్యమవుతుందని, ప్రతిఘటన పోరాటాల నిర్మాణమే పాషకు అర్పించే నిజమైన నివాళ్ళులు అన్నారు. సభకు ముందు పాష స్మారక స్తూపంవద్ద మండల సబ్‌డివిజన్ కమిటి కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ జెండాను అవిష్కరించారు .అనంతరం మేకపోతుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎన్‌డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు, ఎన్‌డి జిల్లాకార్యదర్శి గౌనిఐలయ్య, నాయకులు ననపమ్మయ్య, మాదంశెట్టి నాగేశ్వరరావు, బానోత్ నర్సింహా, లింగన్న ,పాయం సమ్మన్న, గంగారపు బిక్షం, తొగరు కొమరయ్య, ఏపూరి వీరభద్రం, బోనగిరి మధు, అరెం కోటమ్మ, కుక్కమూడి జనార్ధన్, వంగూరి వెంకన్న, సర్పంచ్ చింత భద్రమ్మతదితరులుపాల్గొన్నారు.





## దగాపడ్డ ఉద్యకారుల సమావేశం



మహబూబాబాద్ ( నెహ్రూసెంటర్) సెప్టెంబరు 24 ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమ కారులకు తెలంగాణ వచ్చినతర్వాత పట్టించుకోక పోవడంతో దగాపడ్డ ఉద్యకారులు తమకు న్యాయం చెయ్యాలని కోరుతూ అదివారం జిల్లాకేంద్రంలోని అర్అండ్‌బి గెస్ట్ హౌజ్‌లో సమావేశం నిర్వహించారు. తాము త్యాగాలు చేస్తే రాజకీయ నాయకులు భోగాలు అనుభవిస్తూ ఉద్యమకారులను విస్మరించారని తమకు ఏలాంటి న్యాయం చెయ్యలేదని అరోపించారు. ఈసమావేశంలోనేఉద్యమకారుల వేదిక కమిటిని ఎన్నుకుంది జిల్లా అధ్యక్షులుగా బొ్రాజులింగన్న, జిల్లాప్రధాన కార్యదర్శిగా కైరంకొండ రాము, యండి మమ్మద్‌ఖాన్, ఉపాధ్యక్షులుగా భూక్యశోభన్‌బాబు, చిత్తారి సోమన్నలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు ధరంసోత్ నారాయణసింగ్, భూక్యరాము నాయక్, బాదావత్ సురేష్, భూక్యరమేష్, గందసిరి దేవేందర్, వేణు, యాకయ్య, హన్మంతు, బొందకొల్లపోల్‌రాజ్, వెంకన్న, నూక్య, రాంమూర్తి, జెర్రిపోతుల వెంటయ్య, వేముల క్రిష్ణ, అక్బర్, మహేష్, వెంకన్న, రమేష్, రాములు తదితరులు ఉన్నారు.

## హైమగార్డెన్‌లో మహా అన్నదానం



మహబూబాబాద్, సెప్టెంబర్24, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని హైమాగార్డెన్‌లో నెలకొల్పిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ మాట్లాడుతూ.. అన్నదానం మహాదానం అన్నారు. అన్నదానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్యనారాయణరావు, కురవి జెడ్పీటీసి బండి వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపిపి రావుల నవీన్‌రెడ్డి, హైమాగార్డెన్ ప్రెసిడెంట్ వంకాయలపాటి లెనిన్‌బాబు, జైప్రకాష్, విశ్వనాథ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీధర్, హైమాగార్డెన్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

మరిపెడ, సెప్టెంబర్24, ప్రభాతవార్త

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. ఆదివారం ఆర్ఎస్ ప్లాజా సిద్దివినాయక నవరాత్రి ఉత్సవాల ఆర్గనైజర్ రేసు సునితసత్తిరెడ్డిల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఆకలితోఉన్న వారికి కడుపునిండా అన్నం పెడితే జీవితంలో వారు మరిచిపోరన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూరకుమారి, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటిసి తేజావత్ శారధరవీందర్, ఏ1 కాంట్రాక్టర్ అమృతరావు, వి.నాగేశ్వరరావు, గణేష్, ఉత్సవ కమిటీ సభ్యులు కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, విష్ణువర్ధన్, వెంకన్న, సురేష్, కరుణాకర్, రాంబాబు, యాదగిరి, సత్యనారాయణ, రవికుమార్, నిరంజన్‌రెడ్డి, యాదయ్య, భద్రాచారి, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల డిమాండ్‌లను పరిష్కరించాలి



మరిపెడ, సెప్టెంబర్24, ప్రభాతవార్త

గత 14రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని తొర్రూరు సివిల్‌కోర్ట బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు బి.లాలునాయక్ అన్నారు. ఆదివారం అంగన్వాడీల సమ్మెకు సంఘీబావం తెలిపారు. అంగన్వాడీ లపై పని ఒత్తిడి పెంచుతూ వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం శ్రమదోపిడి చేస్తుందన్నారు. వారికి ఆర్థిక సాయంగా రూ.2వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాములమ్మ, స్వరూప, మంగమ్మ, నీలమ్మ, లక్ష్మి, జ్యోతి, కవిత, ఉమ, రమ, స్వర్ణ, కళమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలి

మరిపెడ, సెప్టెంబర్24, ప్రభాతవార్త

మండలంలోని తానంచెర్ల శివారు పాలేరు వాగుపై వెంటనే బ్రిడ్జిని నిర్మించాలని బిఎస్‌పి జిల్లా ఇంచార్జ్ యల్.విజయ్‌కాంత్ అన్నారు. ఆదివారం జిల్లా నాయకులతో కలిసి బ్రిడ్జిని సందర్శించారు. తానంచర్ల నుండి వాల్యతండాకు పోయే రోడ్డు మార్గంలో పాలేరువాగుపై ఉన్న పురాతన బ్రిడ్జి శిధిలమై కూలిపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి అటువైపుగా ఉన్న వివిధ గ్రామపంచాయతీ ప్రజలు మండలకేంద్రమైన మరిపెడ బంగ్లాకు రావాలంటే తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి స్థానిక సమస్య పట్ల చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, ఐతం ఉపేందర్, బాషిబంగు మహేందర్, పొలెపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్24, ప్రభాతవార్త

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని డిఎస్పి తీర్థాల సత్యనారాయణ అన్నారు. ఆదివారం హౌసింగ్‌బోర్డు కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో రామసహాయం వెంకట్‌రెడ్డి, ఉమ దంపతులు సమకూర్చగా డిఎస్పి ప్రారంభించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. భక్తిశ్రద్దలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. గుగులోతు బాలునాయక్ మంగమ్మ, బానోత్ వీర్యనాయక్, సుష్మ దంపతులచే పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతుల శ్రీనివాస్‌రెడ్డి, కరుణా కర్‌రెడ్డి, రంగారెడ్డి, బాలునాయక్, వెంకన్న, లింగన్న, మల్లారెడ్డి, రాయపాటి వెంకట్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, మోహన్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, అనిల్, అశోక్‌రెడ్డి, సత్యనారాయణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి



కురవి, సెప్టెంబర్24, ప్రభాతవార్త

అంగన్వాడీ టీచర్లు గత 14రోజులుగా సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని రెగ్యులర్ చేయాలని టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీలకు మద్దత ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా అంగన్వాడీలతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. వారికి కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆయన వెంట విద్యార్థి జనసమితి రాష్ట్ర కార్యదర్శి మాలోతు రవినాయక్ ఉన్నారు.

## కుల నిర్మూలనకు ఉద్యమిద్దాం



మహబూబాబాద్, సెప్టెంబర్24, ప్రభాతవార్త

భారతదేశంలో కుల వ్యవస్థ నిర్మూలనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం జ్యోతిరావుపూలే స్థాపించిన సత్యసోదక్ 150వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సనాతన సాంప్రదాయం పేరుతో సతీసహగమనం లాంటి వాటికి వ్యతిరేకంగా పోరాడిన దీరుడని కొనియాడారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దళిత గిరిజనులపై దాడులు పెరిగిపోయాయన్నారు. వీటికి వ్యతిరేకంగా పూలే స్ఫూర్తితో సిందుత్వ దాడులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి హెచ్.లింగన్న, ఎస్.కె బాబు, సామ పాపయ్య, లక్ష్మయ్య, యాకయ్య, కృష్ణ, భీమ, వేణు, ఉపేందర్, కళ్యాణి, శారధ తదితరులు పాల్గొన్నారు.

## కృషియూత్ ఆధ్వర్యంలో రక్తదానం

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్24, ప్రభాతవార్త



పట్టణంలోని వేల్పుల సత్యంనగర్ కాలనీలో దబ్బా అశ్విత తలసేమియా వ్యాదితో బాధపడుతుండడంతో కృషి యూత్ సభ్యులు ఆదివారం రక్తదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న యూత్ సభ్యుల స్ఫూర్తిని కొనియాడారు. గత ఐదు సంవత్సరాలుగా అశ్విత కోసం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఫరీద్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, యాళ్ల మురళీధర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గ్రూప్..I పరీక్ష నిర్వహించలేని అసమర్ధ ప్రభుత్వం బిఆర్ఎస్

నెల్లికుదురు, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ పార్టీ ఉద్యోగాలను అమ్ముకుంటూ, రాష్ట్రంలో గ్రూప్..1 నిర్వహిస్తూ, రద్దుచేపిస్తూ పరీక్ష నిర్వహించలేని అసమర్ధ కేసిఆర్ ప్రభుత్వం యువతను మోసం చేస్తూ, యువత జీవితాలతో చెలగాటం అడుతుందని జిల్లా యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి మద్ది రాజేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణ ఏర్పాటైకయ్యాక నిర్వహించిన గ్రూప్..1 పరీక్ష ఇప్పటికే రెండుసార్లు రద్దుచేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఏపరీక్షలు పారదర్శకంగా జరగడం లేదని, అన్ని అమ్ముకుంటున్నారని, లేదంటే పరీక్షలు రద్దుచేయిస్తున్నారన్నారు. గ్రూప్..1 పరీక్ష రాసి ఉద్యోగాలు సాధించుకుని జీవితాల్లో స్థిరపడాలన్న యువత జీవితాల్లో పలుమార్లు పరీక్షలు రద్దుచేయించి మోసం చేయడమే కాక గొర్రెలిస్తున్నాం, బర్రెలిస్తున్నాం, చేపపిల్లలు ఇస్తున్నాం జంతువులతో సహజీవనం చేయలంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో యువత కన్నెర్ర చేసి దగాకోరు కేసిఆర్ ప్రభుత్వాని ఓడించడానికి నడుం బిగించాలని యువతకు సందేశాన్ని ఇస్తున్నట్లు తెలిపారు.



ఇనుగుర్తి : తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాలను అమ్ముకుంటూ యువతకు అన్యాయం చేస్తుందని యూత్ జిల్లా అధ్యక్షులు గంధసిరి శ్రావణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రధాన కార్యదర్శి కొట్టం చరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ యువత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వంలో యువతకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. పేపర్ల లీకేజి చేస్తు, పరీక్షలను రద్దుచేస్తు యువత జీవితాల్లో చీకట్లను నింపుతుందన్నారు. గల్లిగల్లికి మద్యం షాపులను తెరుస్తూ తాగుబోతులను తయారుచేసె కార్మగారాలుగా బెల్టుషాపులను ప్రభుత్వ కనుసైగల్లానే నడిపిస్తుందన్నారు. ప్రభుత్వం యువతకు చేస్తున్న అన్యాయాన్ని అరికట్టడానికి, వచ్చే ఎన్నికల్లో కేసిఆర్ ప్రభుత్వాంను గద్దెదించడమే లక్ష్యంగా యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ నియోజకవర్గ కార్యదర్శి యాకుబ్, కేసముద్రం మండల యూత్ అద్యక్షులు గొల్లపెల్లి మహేందర్, ప్రశాంత్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాముతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రూ.4.99లక్షల సిసిరోడ్డు పనులు ప్రారంభం

నెల్లికుదురు, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)



మండలంలోని రామన్నగూడెం గ్రామంలోని డబ్బాసెంటర్‌లో రోడ్డుపై నీరు నిలుస్తుండటం, రోడ్డు ఇబ్బందిగా మారిందని తాము ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే ఎమ్మెల్యే స్పందించి గ్రామానికి సిసిరోడ్డు మంజూరి చేసనట్లు మండల అర్ఎస్ఎస్ కోఆర్డీనేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....డబ్బాసెంటర్లో ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధుల నుండి మంజూరి చేసిన రూ. 4.99లక్షల సిసిరోడ్డు నిర్మాణం కొరకు ఆదివారం పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశమల్ల పద్మసాయిలు, వార్డు సభ్యులు శోభన్‌బాబు, కాశమల్ల వెంకన్న, బొర్ర లచ్చమ్మ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ సేవలు మరువలేనివి

పెద్దవంగర, సెప్టెంబర్24, (ప్రభాతవార్త)



సేవా రంగంలో లయన్స్‌క్లబ్ పాత్ర కీలకమని రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావులు అన్నారు. మండకేంద్రంలో లయన్స్‌క్లబ్ కమిటి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి వారు హాజరై మాట్లాడారు. సమాజ సేవ ఓ గొప్ప వరం అన్నారు. అసమర్ధులకు బాసటగా నిలిచి నిస్వార్ధంగా సేవలు అందించాలన్న ఆలోచన దృక్పథం కలిగిన వారంతా లయన్స్‌క్లబ్‌లలో సభ్యులుగా చేరి స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. పురుషుల్లో, మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించే చక్కని వేదిక లయన్స్‌క్లబ్ అన్నారు. పేదవారికి సహాయం చేయడంలో మానసిక తృప్తి ఉంటుందన్నారు. పెద్దవంగర మండల లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షునిగా ఏదునూరి శ్రీనివాస్, సెక్రటరీ ఎర్ర వెంకన్న, ట్రెజరర్‌గా ముత్రిగాడిదల శ్రీనివాస్‌లచే డాక్టర్ వి.శారద ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వెంకటేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, లక్ష్మి నర్సింహరావు, డాక్టర్ రాజేందర్‌రెడ్డి, పాలకుర్తి ఆలయ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ప్రతాపని వెంకటేశ్వర్లు, నాగవాణి, రవీందర్, కిరణ్‌కుమార్, రాంగోపాల్, చంద్రగిరి ప్రసాద్, సర్వేశ్, ఐలయ్య, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న రాష్ట్రప్రభుత్వం

అశ్వాపురం, సెప్టెంబర్24, (ప్రభాతవార్త)

రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటమాడుతుందని, గడిచిన దశాబ్దికాలంలో యువతకు ఉద్యోగకల్పనలో పూర్తిగా విఫలమైందని టీజేఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏర్పడ్డాక 2లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని చెప్పిన కేసీఆర్ ఆచరణలో విఫలమై, ఈ ఏడాది ఎన్నికలలో గెలిచేందుకు మార్చి నెలలో 80వేల ఉద్యోగాల భర్తీకి పూనుకుంటే పరీక్ష పేపర్ల వరుస లీకులతో యువత భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందని అన్నారు. నిరుద్యోగుల విలువైన సమయాన్ని వృధాచేసిన రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ భృతి నెలకు ఐదువేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## భూకబ్జాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.రంగాకిరణ్

కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 24, (ప్రభాత వార్త)

కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలో పాత కొత్తగూడెంలో ఆక్రమంగా ఆక్రమించుకున్న స్థలాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి.రంగా కిరణ్ ఆదివారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సందర్శించి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెంలో దాదాపు రెండు నుంచి నాలుగు కోట్ల విలువ చేసే రెండువేల గజాల ప్రభుత్వ స్థలాన్ని స్థానిక మున్సిపాలిటీలోని కొందరు కీలక వ్యక్తులు ఆక్రమించుకున్నారని అన్నారు. పేదల ఇంటి స్థలా లగురించి గతంలో చదును చేసిన 30 ఎకరాల స్థలానికి చుట్టూ ప్రహరిని నిర్మించారు. ఎ వరూ గుర్తు పట్టకుండా ప్రస్తుతం ఉన్న ప్రహరీ మాదిరిగానే మరో ప్రవహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ విషయంపై స్థానికులు ఎమ్మార్వోకి ఫిర్యాదు ఇవ్వడంతో హుటాహుటిన వచ్చి ప్రహరి నిర్మాణాన్ని తొలగించారు. ఈ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని, అలాగే కబ్జాకు ఎవరైతే పాల్పడ్డారో వారిపై పిడియాక్టు, ల్యాండ్ గ్యాంబ్లింగ్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 2వేల గజాల స్థలం ఆక్రమణకు గురైతే మున్సిపాలిటీ అధికారులు ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తుండడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండలాధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతల చెరువు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చరణ్‌పై అక్రమ అరెస్టుకు ఖండన

ములకలపల్లి, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :

గొత్తికోయల సమస్యలపై భద్రాచలంలో సోమవారం ప్రజాపందా ప్రదర్శనకు కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ను చర్ల పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కేసు పెట్టడం పట్ల ఆ సంఘం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూపా భాస్కర్ ఆదివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్ల పోలీసులు కొండా చరణ్‌ను అరెస్టు చేసి కావాలనే బాంబులు, ఏదో వస్తువులు పోలీసులే తెచ్చిపెట్టి మావోయిస్టు అని అబద్ధపు కేసునమోదు చేసి జైలుకు పంపారని మండిపడ్డారు. ఈ అక్రమ కేసు, అరెస్టును ప్రజాపంథా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కొండా చరణ్ ఇటీవల వరదబాధితుల సమస్యలు, చర్ల మండల సమస్యలు, ఇసుక మాఫియాలపై పోరాటాలు జరిపారని, పోలీసులు ఆ కక్షపూరిత ధోరణితో ఇలా అరెస్టు చేసి కేసునమోదు చేశారని, వెంటనే అక్రమ కేసును ఉపసంహరించుకుని ఆయన్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్, డివిజన్ నాయకులు కొర్సా రామకృష్ణ, కల్లూరు పద్మ, ఎంపీటీసీలు నూపా సరోజిని, మడకం విజయ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయండి

నర్సింహులపేట, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)



నేడు మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించనున్న బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....నేడు నిర్వహించుకునే పార్టీ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గుడిపుడి నవీన్ హాజరయ్యే కార్యక్రమానికి అధిక సంఖ్యలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుభంద కమిటీ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భక్తిశ్రద్దలతో గణేష్ నవరాత్రోత్సవాలు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని వాడవాడల్లో కొలువుతీరిన గణేష్‌లకు భక్తిశ్రద్ధలతో నవరాత్రోత్సవాలను భక్తులు నిర్వహించుకుంటున్నారు. కాగా మండలంలోని చిన్ననాగరం ముత్యాలమ్మ గుడివద్ద గణపతి నవరాత్రోత్సవంలో బాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బాలక్రిష్ణ, రమాదేవి దంపతులు చేయూతను అందించగా, ముఖ్య అతిధిగా విచ్చేసిని వద్దిరాజు దేవేందర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విదంగా మండలంలోని పలు వినాయకులు మండపాల వద్ద అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బి సంపత్, వి సందీప్, వినయ్, అనీల్, మహేష్, భాను, అభినయ్, కృతిక్, శివ, సాయి, ఫన్నీ, లక్కి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గౌడ్‌లను విస్మరించిన పార్టీలను ఓడించడం ఖాయం

## అక్టోబర్ 1న గౌడ గర్జన సభను విజయవంతం చేయాలి

హన్మకొండ,ప్రభాతవార్త

రాష్ట్ర జనాభాలో 12 శాతం ఉన్న గౌడులు ఐక్యమై అక్టోబరు 1న గౌడ గర్జన సభను నిర్వహిస్తున్నట్లు వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ జేఏసీ నాయకులు పెద్ది వెంకటనారాయణగౌడ్, బోనగాని యాదగిరి గౌడ్‌లు తెలిపారు.ఆదివారం ఫాతిమానగర్‌లోని వైష్ణవి గ్రాండ్ హోటల్‌లో గౌడ సంఘాల జేఏసి కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజుగౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడు అసెంబ్లీ జనరల్ స్థానాల్లో ఖచ్చితంగా ఒక్క సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో గౌడులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం



గౌడులను విస మరించిందని దుయ్యబట్టారు.ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రూ.10లక్షల ప్రకటించాలని కోరారు.560జీవో ప్రకారం ప్రతి గౌడ సొసైటీకి ఐదు ఎకరాల భూమి,గౌడ కులస్తుల కోసం రూ.10లక్షలతో గౌడబంధు ఏర్పాటు చేయాలని,గీతా కార్మికుల మరణాలను తగ్గించేందుకు మారుతున్న కాలానికి అనుగుణంగా సెప్టీమోకులు,మోపెడ్ వాహనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.అక్టోబర్ 1న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్‌లో జరిగే గౌడ గర్జన సభకు అన్ని రాజకీయ పార్టీలకు భయం పుట్టుకు రావాలని అన్నారు.కార్యక్రమంలో గౌడ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు వద్లకొండవేణు గోపాల్‌గౌడ్, జనగాం శ్రీనివాస్‌గౌడ్,పులి శ్రీనివాస్‌గౌడ్,బత్తని రమేష్‌గౌడ్,నకరకంటి మోహన్‌గౌడ్,పులి మోహన్‌గౌడ్,శ్రీపతి రమేష్ గౌడ్, కురిమిళ్ల శ్రీనివాస్‌గౌడ్, బొల్లికొండ యాదగిరిగౌడ్,బత్తని రాజుకుమార్,కునూరి రంజిత్‌గౌడ్, గట్టు యుగేందర్‌గౌడ్,మార్క సునీల్‌గౌడ్, పంజల జ్ఞానేశ్వర్‌గౌడ్, ఎరుకొండ రమేష్‌గౌడ్, కంకటి సాగర్,శ్రీనాద్ పాల్గొన్నారు.

# పరేషాన్ చేస్తున్న రేషన్‌కార్డు

## లబ్దిదారుల వేలిముద్ర వేతలు

## ఇచ్చే దొడ్డు బియ్యానికి రాద్ధాంతం

పరకాల,ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్బాటంకంగా ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్నారు.ప్రతి రేషన్‌కార్డు కలిగివున్న లబ్దిదారులు ఎవరైనా వేలిముద్ర వేస్తే చాలు బియ్యం డీలర్లు ఇచ్చేవారు.తాజాగా కుటుంబ సభ్యులందరూ వచ్చి వేలిముద్ర వేస్తేనే పంపిణీ చేస్తామని హుకుం జారీ చేయడంతో రేషన్‌కార్డు దారులు పరేషాన్ అవుతున్నారు.ఎందుకంటే కుటుంబంలోని కొందరు సభ్యులు దూర ప్రాంతాల్లో ఉన్నారు.కొందరు ప్రైవేట్ కంపెనీలలో బతుకు బండి కొనసాగించడానికి వలసవెళ్లిన వారు ఉన్నారు.మరికొందరు కుటుంబాలలోని వారు గురుకుల పాఠశాలల్లో విద్యనభ్యసిస్తునా న్నరు. అలాంటి వారందరూ తరలివచ్చి వేలి ముద్ర వేయాలని నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని పలువురు విమర్శిస్తున్నారు.ప్రభుత్వాలు అందించే దొడ్డు రకం బియ్యానికే ఇంత రాద్ధాంతం విధించడ ం ఎంతవరకు న్యాయమని పరకాల ప్రాంతవాసులు ప్రశ్నిస్తున్నారు.గత కాం గ్రెస్ ప్రభుత్వ హయంలో బియ్యంతో పాటు ఏడు రకాల నిత్యవసర సరుకులు అందించేదని పలువురు జ్ఞాపకం చేసుకుంటున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరుపున ఒక్కొక్కరికి రావాల్సి న బియ్యం కోటాలోనూ డీలర్లు రెండు కిలోల బియ ్యం తూకంలో తేడాగా ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు.

# అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల,ప్రభాతవార్త

సీఎం కేసీఆర్ పేదల పాలిట పెద్దన్నలా వ్యవహరిస్తూ పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధరా ్మరెడ్డి అన్నారు.ఆదివారం ఆత్మకూర్ మండలకేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్‌లో ఆత ్మకూర్,దామెర మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 428మందికి గృహలక్ష్మి లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ పాలనలో కరూ ్వలు కరెంట్ కోతలు తప్ప ఏముండేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ మాయమాటలను నమ్మితే మళ్లీ గోసపడుతారన్నారు.కేసీఆర్‌తోనే తెలంగాణకు శ్రీరామరక్ష ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు.ఆయన చేసేది చెప్తారనిఎన్ని అవాంతరాలు ఎదురైనా చెప్పింది తప్పకుండా చేస్తారని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అమలు కాని హామీలు ఇస్తునా న్నరని ధ్వజమెత్తారు.కార ్యక్రమంలో ఎంపీపీలు,జడ్పీటీసీలు,సర్పంచ్‌లు,పిఏసిఎస్ చైర్మన్లు,రైతు సమన్వయ కమిటీ సభ్యులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

## ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మారుజోడు రాంబాబు



హన్మకొండ,ప్రభాతవార్త

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని విద్య ఉపాధి రంగాల్లో ప్రాధాన్యత దక్కుతుందని తైక్వాండో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు రాంబాబు అన్నారు.ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో క్రీడలను మారజోడు రాంబాబు ముఖ్య అతిథిగాహాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు.క్రీడల వల్ల శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు.క్రీడాకారులకు నిరంతర సాధనతో పాటు సంకల్ప బలం ఉండాలని ఉన్నారు.బాల్య దశ నుండి చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రావీణ్యం అవసరమని అన్నారు. కార్యక్రమంలో జాతీయ జాయింట్ సెక్రటరీ దండు సురేష్,తైక్వాండో కమిటీ జిల్లా చైర్మన్ అబ్దుల్ ఫరూక్,అడ్వైజర్ కమిటీ చీఫ్ వంశీకృష్ణ,ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటస్వామి,జిల్లా అధ్యక్షులు రజినీకాంత్,వరంగల్ అధ్యక్షులు రాజు,ములుగు జిల్లా అధ్యక్షులు సురేష్,విజయ్‌కుమార్,ములుగు జిల్లా జాయింట్ సెక్రటరీ నిశాంత్ పాల్గొన్నారు.

# నేడు గ్రీవెన్స్ డే రద్దు

హన్మకొండ,ప్రభాతవార్త

నేడు కలెక్టర్ మీటింగ్ హాల్ నుందు నిర్వహించబడే గ్రీవెన్స్ డే(ప్రజావాణి)ని పరిపాలన పరమైన కారణాల వల్ల గ్రీవెన్స్ డేను రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున నేడు ప్రజలు ఎవరు తమ ఫిర్యాదులను అందజేసేందుకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ప్రకటనలో వెల్లడించారు.

# ఉత్సవ కమిటీ సభ్యులకు విరాళాలు అందజేత

మహముత్తారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలోని బాలాజీ తండా, నాయక్ వాడ, పాత రేగులగూడెం, గాజరంపల్లి గ్రామాలలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన మండపాలలో గణనాథులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి దర్శించుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకొని, ఉత్సవ కమిటీ సభ్యులకు విరాళాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# రాజకీయాల్లో యువత రాణించాలి



కేసముద్రం రూరల్, సెప్టెంబర్24, ప్రభాతవార్త

నేటి రాజకీయాల్లో యువత రాణించాలని గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గణపతి నిమజ్జనంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యువత మంచిమార్గంలో నడువాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఐక్యంగా ఉండి భవిష్యత్ రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తూ గ్రామాభివృద్ధిలో తొడ్పడాలన్నారు. యువకులు సమ్మయ్యగౌడ్‌ను సన్మానించారు.

**–కోరుకొండపల్లిలో..**

మండలంలోని కోరుకొండపల్లి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పైండ్ల అనిరుద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పైండ్ల దినేశ్, దిలీప్, లక్ష్మినారాయణ, పవన్, సందీప్, కౌషిక్, సూరయ్యచారి, సురేష్, శ్రీనివాస్, సిద్దార్థ, నందగోపాల్, తరుణ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఘటన ఉద్యమ పోరాట యోధులకు ఘనంగా 3వ వర్ధంతి



కొత్తగూడ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ప్రతిఘన ఉద్యమ పోరాట యోధుడు ఎస్‌కె ముక్తార్ పాషా, శ్రీకాకుళ గిరిజన సాయుధ యుఆధురాలు పైలా చంద్రక్క ల 3వ వర్ధంతిని మండల కేంధ్రంలోని స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలడుగు క్రిష్ణ స్మారక భవనంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ గూడూరు, గంగారం మండలాల సబ్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి,రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కొత్తగూడ, గంగారం , గూడూరు మండలాల సబ్ కమిటీ నాయకులు పులన్న మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు భారత కార్మిక సంఘాల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె ముక్తాం పాషా ఉమ్మడి వరంగల్,ఖమ్మం జిల్లాల ఏజెన్సీ ప్రతిఘటన పోరాట పందాను సజీవంగా నిర్మించడంలో ముఖ్యుడని అన్నారు.ఆయన త్యాగాలు భవిష్యత్ తరాలకు స్పూర్తిదాయకంగా తీసుకొని ముందుకు పోవాలని అన్నారు. అనేక పోరాటాలను రూపకల్పన చేసి నాయకత్వం వహించాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలను బలపర్చి ప్రజలను విప్లవ కార్మిక ఉద్యమంలో నడిపించడంలో అగ్రభాగాన నిలిచా డని అన్నారు.పైల చంద్రక్క వీర శ్రీకాకుళం గిరిజన సాయుధ పోరాటంలో ఆదివాసీ గిరిజన పేద ప్రజల కోసం అనేక ప్రజా ఉద్యమాలను అజ్ఞాతంలో ఉండి నడిపించి సంవత్సరాల తరబడి జైలు జీవితాలని రాజ్యం నిర్భంధాలను ఎదుర్కొని చివరి శ్వస వరకు విప్లవోద్యమంలో నడిచారని అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు భూర్క వెంకటయ్య, శ్రీశైలం, గజ్జి సోమన్న, జీవన్, దేవేందర్, మంగన్న, రామచంద్రు, రాజల్లు, జామ్లా రామ్‌సింగ్ సరోజన, రామ్ చందర్, బానోత్ యాకయ్య, దేవులపల్లి మంగన్న,యాదగిరి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులపై కొరవడిన స్పష్టత

**ఒక్కో వైపున 50 ఫీట్ల మంజూరు**
**బదులుగా ఒకసారి 35,38 మరోసారి 40 ఫీట్లుగా తీర్మానం నిర్మాణాల తొలగింపుకు కొందరి సహకారం**
**మరికొంతమంది పైరవీల జోరు**
**సైడ్ కాలువలు లేకపోతే నిధులు నీళ్ల పాలే**
**పూర్తికాని రోడ్డు ప్రయాణికుల ఇబ్బందులు**
**పట్టించుకోని అధికారులు**
**అంటి ముట్టనట్లుగా గ్రామపంచాయతీ**

చెన్నారావుపేట-ప్రభాతవార్త
రోడ్డు విస్తరణ మండల కేంద్రం అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూడగా ఎవరకు పనులు మొదలు కాగా అట్టి పనులకు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి.దీంతో పనులు పూర్తికాక అధ్వానంగా మారిన రోడ్డుతో ప్రయాణికుల పాట్లు తపపడం లేదు.ఇలాంటి దుస్థితి చెన్నారావుపేట మండల కేంద్రంలో నెలకొంది.అన్ని మండల కేంద్రాలను అభివృద్ధి చేసిన మాదిరిగానే చెన్నారావుపేట ప్రధాన రహదారిని సైతం విస్తరించి డివైడర్లు సైడ్ కాలువలు నిర్మించేందుకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో ప్రభుత్వం రోడ్లు భవనాల శాఖ ద్వారా రూపాయలు 2 కోట్ల 40 లక్షలు మంజూరు చేసింది.వీటితో ప్రధాన రహదారి 800 మీటర్ల పొడవునా విస్తరించాల్సి ఉంది.

**లోపించిన స్పష్టత.....**
కాగా ప్రభుత్వం ఒకోవైపున 50 ఫీట్లు విస్తరించాలని మంజూరులో పేర్కొంది.ఎందుకు బదులుగా స్థానికుల విన్నపంతో గ్రామపంచాయతీ ఒక దఫా 35 అని 38 అని మరోసారి 40 ఫీట్లు అని పేర్కొంది.దీంతో తొలుత హడావుడి చేసిన చివరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉండిపోయింది.

**కొంతమంది పైరవీల జోరు...**
కాగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న వర్తక వ్యాపారులు సామాన్యులు మరికొంతమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిర్మాణాలు తొలగించుకున్నారు.ఐదులుగా మరికొంతమంది పైరవీల జోరుతో తొలగింపు చేయక పాతుకుపోయారు.

**తొలగింపులో కనిపించని సమతూకం...**
నిర్మాణాల తొలగింపులో సమతూలం లేదని పలువురు ఆక్షేపిస్తున్నారు. కొందరికి ఒకలాగా మరి కొంతమందికి ఇంకోలాగా వివక్షత చూపుతున్నారు. అభివృద్ధి కోసం సహకరించాల్సిన వారే ఇలా చేయడం సరికాదు అంటున్నారు.నిర్మాణాలు కోల్పోయి తాము ఎంతో నష్టపోయామని చిరు వ్యాపారులు సైతం సర్వం కోల్పోయి అప్పులపాలయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకోని అధికారులు...**
కాగా రోడ్డు పనులు మొదలైన నాటినుండి నేటి వరకు ఆటంకాలు కలుగుతున్న అటు అధికారులు కానీ ఇటు గ్రామపంచాయతీ గాని పట్టించుకోకవడం పట్ల స్థానికులు విమర్శిస్తున్నారు. విద్యుత్ స్తంభాలు తొలగింపు పూర్తి కాక రోడ్లపైనే నీరంతా పేరుకుపోతుందంటున్నారు.రోడ్డు ఇరువైపులా ఉండాల్సిన సైడ్ కాలువలు చేపట్టకపోతే వేసిన రోడ్డు నీటిపాలె అవుతుందంటున్నారు.అంతేగాక ఈ మార్గంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండడంతో ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విస్తరణ పనులపై స్పష్టత ఇచ్చి పనులు పూర్తయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.





# గ్రూఫ్..I పరీక్ష నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం బిఆర్ఎస్



నెల్లికుదురు,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
బిఆర్ఎస్ పార్టీ ఉద్యోగాలను అమ్ముకుంటూ,రాష్ట్రంలో గ్రూఫ్..1 నిర్వహిస్తూ, రద్దుచేపిస్తూ పరీక్ష నిర్వహించలేని అసమర్థ కేసిఆర్ ప్రభుత్వం యువతను మోసం చేస్తూ,యువత జీవితాలతో చెలగాటం ఆడుతుందని జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మద్ది రాజేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణ ఏర్పాటైనయ్యాక నిర్వహించిన గ్రూఫ్..1 పరీక్ష ఇప్పటికే రెండుసార్లు రద్దుచేశారన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో ఏపరీక్షలు పారదర్శకంగా జరగడం లేదని,అన్ని అమ్ముకుంటున్నారని, లేదంటే పరీక్షలు రద్దుచేయిస్తున్నారన్నారు. గ్రూఫ్..1 పరీక్ష రాసి ఉద్యోగాలు సాధించుకుని జీవితాల్లో స్థిరపడాలన్న యువత జీవితాల్లో పలుమార్లు పరీక్షలు రద్దుచేయించి మోసం చేయడమే కాక గొర్రెలిస్తున్నాం, బర్రెలిస్తున్నాం, చేపపిల్లలు ఇస్తున్నాం జంతువులతో సహాజీవనం చేయలంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో యువత కన్నెర్ర చేసి దగాకోరు కేసిఆర్ ప్రభుత్వాని ఓడించడానికి నడుం బిగించాలని యువతకు సందేశన్ని ఇస్తున్నట్లు తెలిపారు.

**ఇనుగుర్తిలో.......**
ఇనుగుర్తి : తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాలను అమ్ముకంటూ యువతకు అన్యాయం చేస్తుందని యూత్ జిల్లా అధ్యక్షులు గంధసిరి శ్రావణ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ప్రధాన కార్యదర్శి కొట్టం చరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ యువత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వంలో యువతకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.పేపర్ల లీకేజీ చేస్తు,పరీక్షలను రద్దుచేస్తు యువత జీవితాల్లో చీకట్లను నింపుతుందన్నారు.గల్లిగల్లికి మద్యం షాపులను తెరుస్తూ తాగుబోతులను తయారుచేసే కార్మాగారాలుగా బెల్టుషాపులను ప్రభుత్వ కనుసైగల్లోనే నడిపిస్తుందన్నారు.ప్రభుత్వం యువతకు చేస్తున్న అన్యాయాన్ని అరికట్టడానికి,వచ్చే ఎన్నికల్లో కేసిఆర్ ప్రభుత్వంను గద్దెదించడమే లక్ష్యంగా యువత పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి యాకుబ్,కేసముద్రం మండల యూత్ అధ్యక్షులు గొల్లపెల్లి మహేందర్,ప్రశాంత్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాముతోపాటు పలువురు పాల్గొన్నారు.

# బడే నాగజ్యోతి గెలుపే దిశగా కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేయాలి

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు**

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:
బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏటురునాగారం మండల కేంద్రంలోని వైజంక్షన్ వద్ద గల బిఆర్ ఫంక్షన్ హాలు యందు హాజరైన ములుగుజిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, మరియు మూడు మండలాలు సమన్వయ కర్త రోడ్డు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, ములుగుజిల్లా జడ్పీ చైర్మన్ నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆరు గ్యారెంటీలు అని కాంగ్రెస్ వాళ్లు చెబుతున్నారు. దేశంలో వేరే రాష్ట్రలలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీల నుండి ముఖ్యమంత్రులుగా కొనసాగుతున్నారు. మరి ఎందుకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తరహాలో ఏ ఒక్క సంక్షేమ పథకాలను ఇవ్వడం లేదు. మరి కాంగ్రెస్ పార్టీ వారు తెలంగాణ రాష్ట్రంలో ఎలా పతకాలను అమలు చేస్తారు అని ప్రజలు నమ్ముతారు. ఏ రాష్ట్రాలలో అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దమ్మున నాయకుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అమలు చేసి చూపించారు అని వారు హితోపలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓఆప్సన్ ఎండీ వలియాబీ సలీం, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఖాజా పాషా, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, వినయ్ కుమార్, కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, తురం పద్మ, ఈసం స్వరూప, మెరుగు వెంకటేశ్వర్లు, కావేరి చిన్ని, కృష్ణప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, ముఖ్య సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.



# వన్య ప్రాణులను చంపితే కఠిన చర్యలు

**-పసర ఎస్సై ఎస్.కె. మస్తాన్**

పస్ర ప్రభాతవార్త:
పంట రక్షణకు కరెంటు తీగలు అమర్చరాదని, వన్య ప్రాణులను చంపితే కఠిన చర్యలు తీసుకుంటామని, పసర ఎస్సై షేక్ మస్తాన్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా చల్వాయి మరియు బసాపూర్ పంచాయితీ కార్యాలయలలో సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్సై ఎస్. కె. మస్తాన్ మాట్లాడుతూ.వన్య ప్రాణులను చంపాలని కొందరు కరెంటు తీగలు, ఉచ్చులు అమరుస్తున్నారు అని, ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, వీటి వల్ల మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని ముఖ్యంగా రైతులు పంట రక్షణ కొరకు కరెంటు తీగలు అమర్చరాదని రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేశారు. ఒకవేళ ఎవరైనా అలా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సిసి కెమెరాల ఏర్పాటు వాటి ఆవశ్యకత గురించి వివరిస్తూ, ప్రజలందరు భాగస్వామ్యంగా వారి గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గృహలక్ష్మీ పథకం పేదలకు అందని ద్రాక్షేనా?

**అధికార పార్టీ వారే గృహలక్ష్మీ పథకానికి అర్హులా?**
**పెదలకు దక్కని గృహలక్ష్మీ ఇల్లు. భగవాన్‌రెడ్డి**



మంగపేట సెప్టెంబర్24, ప్రభాతవార్త
గృహలక్ష్మీ పథకంలో అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో హడా విడి చేస్తూ ఈపథకం కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే అన్న విధంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తూడి భగవాన్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం విలేకరులో మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకానికి అర్హులు ఎవరు బిఆర్ఎస్ కార్యకర్తలా లేక పేద ప్రజలా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ లక్ష్యం పేదవారి సొంత ఇంటిని నిర్మించు కోవడమే లక్ష్యంగా దానికి కొంత మంది అధికార పార్టీకి చెందిన బడా నాయకులు ఆలక్ష్యాన్ని నీరు కారుస్తున్నారు. అర్హులు అయిన ప్రతీ పేదవారికి గృహలక్ష్మీ పథకాన్ని వర్తింప జేయాలని అయితే ఈపథకంలో అధికార పార్టీ నాయకులు వారి పలుకుబడిని ఉపయోగించి ఇల్లు ఉన్న వారి అనుచరులకు, వారి కుటుంబ సభ్యులకు, దోస్తులకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు లబ్ధిదారులుగా ఎంపిక చేశారని వాళ్ళనే మంగపేట మండలంలో ఎంపిక చేస్తున్నారని సమాచారం ఉందని భగవాన్‌రెడ్డి తెలిపారు. కొంత మంది అనుచరులకే గృహలక్ష్మీ ఇల్లు ఇస్తున్నారని భగవాన్‌రెడ్డి ఆరోపించారు. ఇతర పార్టీల్లో పని చేసేవారికి ఎట్టి పరిస్థితుల్లో గృహలక్ష్మీ పథకంలో ఎంపిక చేయడం కుదరదని పేద వారైనా సంబంధం లేదని చెప్తున్నారు. ఇది అధికార పార్టీ వాళ్ల కోసం పెట్టిన పథకమని అధికార పార్టీ నాయకులు బాహాటంగానే చెప్తున్నారు. గతంలో కూడా మేజర్ గ్రామ పంచాయితీకి 25డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు కాగా వాటిని ఆత్రాత్త రద్దు చేశారు. మేజర్ గ్రామ పంచాయితీ అయినా కమలాపురానికి ఇప్పటి వరకు 1డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా మంజూరు చేయలేదని ఇప్పుడు గృహలక్ష్మీ ద్వారా వచ్చిన ఇల్లు అన్నీ కూడా పార్టీలకు అతీతంగా నిరుపేదల కుటుంబాలకు ఇవ్వాలని భగవాన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇదే విధంగా వ్యవహరిస్తే అధికారుల కార్యాలయాల ముందు ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.